విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 19 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రధాని పర్యటన ఏర్పాట్లను వేగవంతం చేయండి

గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం వెలగపూడి సచివాలయం సమీపం అమరావతి పరిధిలో వివిధ శంఖుస్థాపన కార్యక్రమాల్లో మే 2వ తేదిన ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటున్న నేపథ్యంలో అక్కడ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ, ఎంటీఎంసీ కమిషనర్ అలీమ్ భాష, ఆర్డీఓ కె.శ్రీనివాసరావు పరిశీలించారు. హెలిప్యాడ్ ఏర్పాట్లు, సభా ప్రాంగణం వద్ద చేపట్టవలసిన ఏర్పాట్లు, వీవీఐపీలు ప్రయాణించే మార్గాలకు సంబంధించి ప్రాంతాలను పరిశీలించి చేపట్టవలసిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్న రోడ్ షో దారిని జిల్లా కలెక్టర్, అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించి చేపట్టవలసిన బ్యారికేడ్ పనులపై సూచనలు జారీ చేశారు. రాష్ట్ర సచివాలయానికి ఎదురుగా ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులు పరిశీలించి నిబంధనల మేరకు నిర్మాణ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ప్రధాని పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను వేగవంతంగా చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీనివాస మూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, గుంటూరు పశ్చిమ తహశీల్దార్ వెంకటేశ్వర్లు, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరక్టర్ వందనం, సీఆర్డీఏ, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో ఫార్మసీ విద్యార్థులకు

మెరుగైన ఉపాధి అవకాశాలు

- 'సిల్వర్ జూబ్లి వేడుక'ల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతి రోడ్డులో ఉన్న హిందూ ఫార్మసీ కళాశాల స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లి, వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయని ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం తెలిపారు. ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మధుకర్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సత్యకుమార్ యాదవ్ కళాశాలలో నూతన పీఎం జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశంలో తయారవుతున్న వివిధ జనరిక్ మందులు, వ్యాక్సిన్లు, మెడికల్ డివైజెస్‌లను ప్రపంచంలోని పలు దేశాలకు ఎగుమతి చేస్తున్నామని, భవిష్యత్‌లో కూడా ఇంకా మంచి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. ఫార్మసి నిపుణులందరికీ ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్, ఆత్మనిర్భర భారత్, జన ఔషధి కేంద్రాలు, వికసిత భారత్ లాంటి ప్రతిపాదనల వలన ప్రజలకు చాలా ఉపయోగాలు ఉంటాయన్నారు. కళాశాలలో యాజమాన్యం వారు ప్రతిపాదించిన ఫార్మసి యూనివర్సిటీ, హోమియో కళాశాల స్థాపనకు సహకరిస్తామని పేర్కొన్నారు.

మిగతా 2 లో ...

26, 27, 28 తేదీల్లో

ఏఐఎస్ఎఫ్ రాజకీయ శిక్షణ తరగతులు

- హామీలు నారా లోకేష్ రెడ్ బుక్‌లో రాసుకోవాలి
- నారాయణ, కార్పొరేట్ సంస్థలకు అప్పగించే ఆలోచన మానుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు ఈ నెల 26, 27, 28 తేదీలలో కడప నగరంలో నిర్వహించడం జరుగుతుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సాయికుమార్ తెలిపారు. ఈ శిక్షణా తరగతుల కరపత్రాలను అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో స్థానిక దాసరి భవన్‌లో శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపైన ఈ రాజకీయ శిక్షణ తరగతుల్లో విద్యార్థులను సైదాంతికంగా తయారు చేసేందుకు శిక్షణ తరగతులు ఉపయోగపడతాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలన్నారు. విద్యను పూర్తిగా కాషాఈకరణ చేసే పద్ధతుల్లో బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుల చరిత్రను తీసివేసి, బ్రిటిష్ వారికి తొత్తులుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడాన్ని ఏఐఎస్ఎఫ్ ఖండిస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలోకొచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా విచ్చిన్నం చేస్తుందన్నారు. మేము అధికారంలోకి వస్తే విద్యార్థులకు ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొస్తామని, అదే విధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను, ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రభుత్వ రంగంలో నడుపు తామని అనేక రకాలుగా మాటలు చెప్పి విద్యార్థుల తల్లి దండ్రులు నమ్మించి గద్దెనెక్కి 10 నెలలు గడుస్తున్నా నేటికీ విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మండిపడ్డారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేని ఫెస్టోలో పెట్టినటువంటి పథకాలను వెంటనే అమలు పర్చి అధికారంలోకి వస్తే ప్రతి బిడ్డకు రూ.15వేలిస్తామని చెప్పి అధికారంలోకొచ్చిన తర్వాత ఈ విద్యా సంవత్సరం అమలు చేయలేమని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తామని చెప్పటం విద్యా ర్థులు, వారి తల్లి తండ్రులను మోసం చేయటమేనన్నారు.

మిగతా 2 లో ...

దుర్గ కో-ఆపరేటివ్ బ్యాంక్

డిపాజిట్ దారులకు న్యాయం చేయాలి

- రూ 5 లక్షలు దాటిన డిపాజిట్ దారులకు చెల్లించాలి
- ఇళ్లపై రుణాలు తీసుకున్న వారికి వడ్డీ మినహాయింపు ఇవ్వాలి
- సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ : 96 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గలిగిన దుర్గా కోఆపరేటివ్ బ్యాంక్ లైసెన్సును రద్దు చేస్తూ ఆర్‌బీఐ ఉత్తర్వులు ఇవ్వడంతో డిపాజిట్ దారులు ఆందోళనలో ఉన్నారని సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం వన్ టౌన్ లెనిన్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ. 5 లక్షలు లోపు డిపాజిట్ దార్లకు చెల్లింపు మంచిది: డిపాజిట్ ఇన్సూ రెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డీఐసీజీసీ) ద్వారా ఐదు లక్షల లోపు డిపాజిట్ చేసుకున్న డిపాజిట్ దారులకు చెల్లించటం మంచిదే, దుర్గ కోఆపరేటివ్ బ్యాంక్ చెందిన రూ 67 కోట్లు డిపాజిట్లు జాతీయ బ్యాంకులు మరియు గవర్నమెంట్ సెక్యూరిటీస్ లో ఉండగా, మొత్తం 11 వేల డిపాజిటర్లకు దుర్గ కోఆపరేటివ్ బ్యాంకు చెందిన చెల్లించవలసినది సుమారు 56 కోట్లు మాత్రమే, మొత్తం అందరికీ చెల్లించగా మిగిలే మిగులుతుంది.

5 లక్షల డిపాజిట్లు దాటిన వారి పరిస్థితి ఏంటి ?: ఐదు లక్షల పై నుండి సుమారు 50 లక్షల వరకు డిపాజిట్ చేసుకున్న డిపాజిట్ దారులు 298 మందికి చెల్లించవలసినది 30 కోట్ల లోపు మాటే, వారికి ఎప్పుడూ?ఎలా చెల్లిస్తారు? చెప్పవలసిన అవసరం లిక్విడేటర్, మరియు కోపరేటివ్ శాఖ అధికారుల పైన ఉన్నది, వారు ఆ విధంగా తెలియజేసి డిపాజిట్ దారుల ఆందోళన తొలగించవలసిందిగా కోరుతున్నాము.

లోన్లు వసూళ్లపై ప్రణాళిక ప్రకటించాలి : దుర్గ కో-ఆపరేటివ్ బ్యాంకు నుండి తమ ఇళ్లపై లోన్లు తీసుకున్న వారి నుండి అసలు 40 కోట్లు కాగా, దీనిపై వడ్డీ ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోయి షుమారు 150 కోట్ల మేరకు చేరుకుంది, పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు మాత్రమే ఈ బ్యాంకులో ఇళ్లపై లోన్లు తీసుకునేది, 2018 సంవత్సరం నుండి లోను కట్టమని అడిగే అధికారులు లేకపోవడం, ఇదే సమయంలో కరోనా కష్టకాలంలో అతలాకుతలమైపోయిన ఆర్థిక వ్యవస్థ వలన ఎవరు సక్రమంగా లోన్లు కట్టలేకపోయారు, ఫలితంగా వడ్డీలకు వడ్డీలు పెరిగిపోవడంతో లోన్లు తీసుకున్న వారు అప్పు విపరీతంగా పెరిగిపోయింది, అందువలన పేద మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని వడ్డీ లో మినహాయింపు ఇచ్చి వారిని ఆదుకోవాల్సిం దిగా సీపీఐ కోరుతుంది.

మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

దుర్గ కో-ఆపరేటివ్ బ్యాంక్

డిపాజిట్ దారులకు న్యాయం చేయాలి

బ్యాంకు ఉద్యోగస్తులను ఆదుకోవాలి: తమ జీవితకాలం దుర్గా కోపరేటివ్ బ్యాంకులో పనిచేస్తున్న ఉద్యోగస్తుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఐ డిమాండ్ చేసింది.

షేర్ హోల్డర్స్‌కి పంచాలి: ఎలాగూ 5 లక్షల లోపు డిపాజిట్ దార్లకు (డీఐసీజీసీ) ఇన్సూరెన్స్ వారు చెల్లిస్తున్నందున, దుర్గా కోపరేటివ్ బ్యాంకు ఇతర బ్యాంకులలో డిపాజిట్ చేసిన మొత్తాలను ఉపసంహరించుకొని, లోన్లు ఇచ్చిన వారి నుండి వచ్చిన డబ్బు వసూలు చేసిన అనంతరం బ్యాంకులో ఉన్న సుమారు 30 వేల షేర్ హోల్డర్స్‌కు విధులను పంచాలి. పై సమస్యల పరి ష్కారానికి ఏపీ స్టేట్ కో-ఆపరేటివ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని డిపాజిట్ దారులను, లోను తీసుకున్న లోన్లలను, ఉద్యోగస్తులను ఆదుకొని సమస్య పరిష్కరించవలసిందిగా సీపీఐ విజయవాడ నగర సమితి డిమాండ్ చేస్తుంది. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో నగర పార్టీ సహాయ కార్యదర్శులు లంక దుర్గా రావు, నక్క వీరభద్రరావు, కార్యదర్శి వర్గ సభ్యులు బుట్టి రాయప్ప, మూలి సాంబ శివ రావు, పంచదార్ల దుర్గాంబ,కొట్టు రమణా రావు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో ఫార్మసీ విద్యార్థులకు

మెరుగైన ఉపాధి అవకాశాలు

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మధుకర్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక విద్యతో పాటు మంచి నడవడికను, జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. వేడుకలకు అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు 1999 సంవత్సరంలో బి.ఫార్మసి కోర్సుతో ప్రారంభించి ప్రస్తుతం డి.ఫార్మసి, బి.ఫార్మసి, ఎం.ఫార్మసి, పరిశోధన కేంద్రంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూధనరావు ఫార్మసి కళాశాల అభివృద్ధికి పాటు పడిన కమిటీ సభ్యులు మాధవపెద్ది రాధాకృష్ణమూర్తి, సీహెచ్. సూర్యనారాయణ మూర్తి, గొడవర్తి సత్యనారాయణ సేవలను కొనియాడారు.

26, 27, 28 తేదీల్లో

ఏఐఎస్ఎఫ్ రాజకీయ శిక్షణ తరగతులు

మరి ఈ విద్యా సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఎవరిని అడగాలని ప్రశ్నించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జీవో నెంబర్ 107 , 108 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తూ అంగట్లో సరుకు లాగా ఎంబిబిఎస్ సీట్లను అమ్మేసిందని నారా లోకేష్ యువగళం పాదయాత్రలో వేలాది మంది విద్యార్థులు, యువత ముందు మాట్లాడుతూ మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ జీవో నెంబర్స్‌ని రద్దు చేసి ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుతున్న విద్యార్థులు, ఆయా కోర్స్ పూర్తి చేసిన విద్యార్థులు 10 లక్షలకుపైగా వారి సర్టిఫికెట్లు రాక ఉద్యోగాలకు వెళ్లలేకపోతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,680 కోట్లు పెండింగ్‌లో ఉంటే సంక్రాంతి కానుకగా రూ.788 కోట్లు మాత్రమే ప్రకటిస్తే మిగతా డబ్బులు ఎవరు చెల్లిస్తారని నిలదీశారు. మాకు కావాల్సింది రూ.788 కోట్లు కాదు చంద్రబాబు నాయుడు గారు రూ.3680 కోట్లు తక్షణమే విడుదల చేయాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలల గడుస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ జీవో నెంబర్ 77 దాని మాట అసలు ఎక్కడ కూడా ప్రస్తావన రాష్ట్ర ప్రభుత్వం చేయటంలేదన్నారు. తక్షణమే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులలో సుదీర్ఘంగా మూడు రోజులపాటు చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఈ శిక్షణ తరగతులకు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు రంజిత్, జగదీష్ కోశాధికారి సురేష్ నాయకులు దీపక్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



విశాలాంధ్ర-గన్నవరం: హనుమాన్ జంక్షన్ విజయవాడ రోడ్ వేలేరు క్రాస్ రోడ్ వినాయకుడి గుడి సమీపంలో హనుమాన్ జంక్షన్ నుంచి వీరవల్లి వైపు సర్వీస్ రోడ్ లో వెళుతున్న ఎర్టిగా కారును ఢీకొట్టిన టూవీలర్ ప్రయాణి కుడు తీవ్రగాయాలతో మృతి చెందాడు. హనుమాన్ జంక్షన్ వెళ్తున్న టు వీలర్ వాహనదారుడు వేలేరు క్రాస్ రోడ్ వద్ద హనుమాన్ జంక్షన్ సర్వీస్ రోడ్ లోకి వెళుతూ ఎదురుగా వస్తున్న ఎర్టిగా కారును ఢీకొట్టి రోడ్డు ప్రమా దానికి గురైన షేక్ బాబు ఫక్రుద్దీన్ (51) దుర్మరణం. కారు యజమానిది హనుమాన్ జంక్షన్ నల్లి శ్యాంబాబు (రాజు) పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని బాడీని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి విచారణ చేస్తున్నమని తెలిపారు.

బకాయిలను విడుదల చేయాలి

విశాలాంధ్ర - గన్నవరం : ఏఐఎస్ఎఫ్ గన్నవరం నియోజవర్గం సమితి సమా స్థానిక కామ్రేడ్ చింత పల్లి పాపారావు భవన్ , సీపీఐ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ నియోజవర్గ కార్యదర్శి వాసుదేవరావు మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో స్నేహ భావంతో మెలగాలి అదేవిధంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. గన్నవరం నియోజవర్గంలో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగించాలి. ఈ మధ్యకాలంలో గన్నవరంలో ఉన్నటువంటి పశువైద్య విద్యార్థుల గౌరవ వేతనం పెంచాలన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు అదేవిధంగా ఎన్డీఏ కోటమే ప్రభుత్వం ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను వెంటనే అమలుపరచాలని ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులకు రూ.15వేల చొప్పున అందించాలి అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి అనంతరం నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. నియోజక వర్గ కార్యవర్గ సభ్యులు కాట్రగడ్డ రామచంద్ర జోషి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యావిధానం భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ గన్నవరం నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులుగా క్రాంతి, వీజీ ధీరజ్ ఆఫీస్ బేరర్స్ గా మౌనిష్, ప్రిన్స్, హుస్సేన్, రోహి, ప్రణవ్ ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులు కట్టావారపు విజయరావు విద్యార్థులు పాల్గొన్నారు.

గిన్నిస్ రికార్డులో చిన్నారులు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : గిన్నిస్ రికార్డు కార్యక్రమంలో నగరానికి చెందిన చిన్నారులు అద్భుత ప్రదర్శన కనబరిచి గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించుకున్నారు. డిసెంబరు 1న విజయవాడలో హలేల్ సంగీత పాఠశాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 1046 మంది ఒకే సమయంలో సంగీత పరికరమైన కీబోర్డు వాయించి గిన్నిస్ రికార్డు నెలకొల్పారు. శామ్యూల్ రిచర్డ్ కొచ్చెర్ల (5వ తరగతి) సారా జోనా కొచ్చెర్ల (2వ తరగతి), జాషువా జేమ్స్ మేడేపల్లి (10వ తరగతి) ఉన్నారు. నగరంలోని డాక్టర్ కేకేఆర్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న చిన్నారులు వారి తల్లిదండ్రులు కొచ్చెర్ల సిల్వెస్టర్, విజయశాంతిల ప్రోత్సాహంతో వారితో పాటు పాల్గొని కీబోర్డుపై లయ ప్రధానంగా విన్యాసం చేసి అబ్బురపరిచారు. ఏప్రిల్ 14న హైదరాబాద్‌లో హలేల్ సంగీత పాఠశాల స్థాపకుడు పాస్టర్ అగస్టీన్ చేతుల మీదుగా గిన్నిస్ సర్టిఫికేట్‌ను అందుకున్నారు. చిన్నారులను ఉపాధ్యాయ బృందం, అభినందించారు.

అంతర్గత రహదారుల అభివృద్ధికి కృషి : యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : గ్రామాల్లో అధ్వాన్నంగా మారిన అంతర్గత రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతని స్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు గన్న వరం మండలం మాదలవారి గూడెంలో రూ.43 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ముస్తాబాద్‌లో రూ.71 లక్షల నిర్మించిన రెండు సీసీ రోడ్లను పురుషోత్తపట్నం గ్రామంలో రూ. 30 లక్షల ఖర్చుతో నూతనంగా నిర్మించిన ఒక సీసీ రోడ్డును శుక్రవారం ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్లపాటు రహదారుల అభివృద్ధిని పట్టించుకోకపోవటంతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడ్డారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత అధ్వాన్న రహ దారులను పునర్నించే కార్యక్రమం వేగవంతంగా సాగుతుందన్నారు. గన్నవరం నియోజకవర్గంలో ఇప్పటికే పలు గ్రామాలకు ప్రధాన రహదారులను అంతర్గత రహదారులను పునర్ నిర్మించినట్లు చెప్పారు. ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు గ్రామాల్లోని అంత ర్గత రహదారులన్నీ సీసీ రోడ్లుగా మార్పు చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దొంతు చిన్న, నాయకులు పొలదుసు మల్లిఖార్జునరావు, మేడేపల్లి రమ, ఆయా గ్రామటిడిపి అధ్యక్షులు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీ తిరుపతమ్మ విగ్రహ ప్రతిష్ఠ

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం మంత్రి పాలెం గౌడ పేట (ఎం.పి.యూపీ పాఠశాల సమీపం)లో నిర్మించిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య, నాగేంద్ర స్వామి విగ్రహప్రతిష్ఠ పండితుల వేదమంత్రాల నడుమ మంగళ వాయిద్యాల హోరులో శుక్రవారం నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార రాజా ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మురాల శ్రీనివాసరావు-కవిత, జంపని గురవయ్య -మణి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమంలో మండల టిడిపి కార్యదర్శి వీరంకి తులసీ దాస్, గ్రామ టిడిపి అధ్యక్షులు వేమూరి రజనీకాంత్, నాయకులు ఆత్రేయ, నెరుసుచంద్రశేఖర్, వీరంకి హరిబాబు, బోగాదినాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్త బృందం తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్నిమాపకశాఖ అవగాహన ప్రదర్శన

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా విస్సన్నపేట అగ్నిమాపకశాఖ శుక్రవారం అవగాహన ప్రదర్శన నిర్వహించింది. స్థానిక ఇండేన్ గ్యాస్ సంస్థ ప్రాంగణంలో ప్రమాదాల సమయంలో తాము చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించి, ఈ సమయంలో సిబ్బంది వ్యవహరించాల్సిన ముందు జాగ్రత్త చర్యలను వివరించారు. కార్యక్రమ ంలో గ్యాస్ డీలర్ శ్రీనివాసరావు, అగ్నిమాపక సిబ్బంది భరత్‌భూషణ్, నరేష్, రామారావు, నాగులమీరా తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వాసికి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : విజయవాడకు చెందిన నూకతోటి రంజిత్ కుమార్‌కు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. రంజిత్ కుమార్ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సైకాలజీ విభాగం ఆచార్యులు వి. శ్రీకాంత్ రెడ్డి పర్యవేక్షణలో "మధ్యస్థ వయస్సులో, వృద్ధాప్యంలో వున్న ప్రజలకు ఒత్తిడి, ఆందోళన, నిరాశపై విపాశాన ధ్యానం వల్ల మానసిక శ్రేయస్సు ప్రభావం "అనే అంశం పై పరిశోధన చేశారు. ఆయన సమర్పించిన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. రంజిత్ కుమార్ విజయవాడ స్పార్క్ సైకాలజీ కౌన్సిలింగ్ సెంటర్ లో సేవలు అందిస్తున్నారు. పీహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ పొందిన సందర్భంగా రంజిత్ కుమార్ ను సైకాలజిస్ట్ డాక్టర్ రమేష్, సైకాజీ విభాగం సిబ్బంది, బంధుమిత్రులు అభినందించారు.

పంట పొలాలలో మట్టి నమూన సేకరించాలి

వ్యవసాయ అధికారి మనోహర్‌రావు

విశాలాంధ్ర-గన్నవరం : పంట పొలాలలో మట్టి నమూనా తప్పని సరిగా సేకరించాలి వ్యవసాయ అధికారి మనోహర్ రావు సూచించారు. శుక్రవారం గన్నవరం మండలంలో గన్నవరంవ్యవసాయ కార్యాలయం నందు మట్టి నమూనా సేకరణ పై గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు ఉద్యాన సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. జిల్లా ఇన్చార్జ్ వ్యవసాయ శాఖ అధికారి మనోహర్ రావు శిక్షణ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ గ్రామాల్లోని అన్ని పంట పొలాల్లో మట్టి నమూనా సేకరించాలని తెలిపారు. అలాగే వేసవిలో తీసేటువంటి మట్టి నమూనాలను సేకరణ పై తగు సూచనలు, దాని యొక్క ఆవశ్యకత గురించి తెలిపారు. మట్టి నమూనాలు సేకరించి మట్టి నమూనా పరీక్ష కేంద్రం గుడివాడకు పంపాలని సూచించారు.అదే విధంగా గ్రామంలో వేసవిలో వేసే పంటలకు ఈక్రాప్ బుకింగ్ మొదలైనదని మార్చి ,ఏప్రిల్ లో వేసిన పంటలన్నీ కూడా పంట నమోదు అయ్యేలా చూడాలని తెలిపారు. పీఎండీఎస్ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ నవధాన్యాల సాగు గురించి వివరించారు, అలాగే పంట వ్యర్థాలను తగలబెట్టకుండా ఉండాలని, పంట తగలబెట్టడం వల్ల నేలలోని పోషకాలు నశించి భూసారానికి పర్యావరణానికి హాని కలుగుతుందని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్ రావు సహాయ వ్యవసాయ సంచాలకులు గన్నవరం ఎం సునీల్, గన్నవరం వ్యవసాయ అధికారిని వై రజని, లంకా శ్రీనివాసరావు బాపులపాడు వ్యవసాయ అధికారిని జె భవాని గారు, విఏఏ లు, వి హెచ్ ఒ లు, యం పి ఈ ఒ లు పాల్గొన్నారు.

పాపవినాశనం కరకట్ట పై రోడ్డు ప్రమాదం

- ఓ వ్యక్తి మృతి, ఒకరికి గాయాలు

విశాలాంధ్ర - ఘంటసాల : ఘంటసాల మండలం పాపవినాశనం కరకట్ట పై ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతిచెందగా మరొక వ్యక్తి తీవ్ర గాయాల పాలైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికుల అందించిన వరాల మేరకు ఘంటసాల మండలం గోగినేనిపాలెం గ్రామానికి చెందిన దాసి వెంకటేశ్వరరావు, గరికముక్కు శ్రీనివాసరావు బైక్ పై విజయవాడ వెళ్లి వస్తుండగా పాపవినాశనం ఆశ్రమం సమీపంలో బైక్ అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టారు. వెంకటేశ్వరరావు సంఘటన స్థలంలోనే మృతి చెందగా శ్రీనివాసరావు కాలు విరిగింది. స్థానికులు 108 సమాచారం అందించగా మోపిదేవి 108 ఇఎంటి సిహెచ్ వెంకట నరసయ్య, పైలెట్ దిలీప్ బాబు సంఘటన స్థలానికి చేరుకుని గాయాలు పాలైన శ్రీనివాసరావు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.కొద్ది క్షణాల్లో ఇంటికి చేరుకోవాల్సిన వెంకటేశ్వరరావు హఠాత్తుగా మరణించడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై కె. ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

నేడు స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో శనివారం స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సీహెచ్ చిన్నరాట్నాలు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి స్థానిక మండలపరిషత్తు కార్యాలయంలో ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని ఆయన వివరించారు.

విద్యార్థులు లక్ష్యాలను అధిగమించాలి : ఎదగాలి

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

విశాలాంధ్ర-చల్లపల్లి : విద్యార్థులు లక్ష్యాలు నిర్దేశించుకుని ఎదగాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. ఇటీవల రాష్ట్ర స్థాయిలో జరిగిన ఐ.ఎన్.టీ.ఎస్.ఓ పరీక్షల్లో చల్లపల్లి మండలం లక్ష్మీపురం పంచాయతీ రామానగరం శ్రీ చైతన్య టెక్నోస్కూల్ విద్యార్థులు లాప్‌టాప్, ట్యాబ్, స్మార్ట్‌వాచెస్, హెడ్‌సెట్, స్కై బ్యాగ్స్ గెలుపొందారు. ఈ సందర్భంగా విజేతలకు శుక్రవారం అవనిగడ్డలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదుగా బహుమతులను అందచేశారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, తూర్పు కృష్ణాడెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు విజేతలకు అభినందనలు తెలిపారు. ఈ పరీక్షల్లో సిద్దెల శామ్యూల్ రాజ్ లాప్ టాప్, వేములపల్లి యువన్ కార్తికేయ ట్యాబ్, గణపరెడ్డి వేద వైష్ణవి ట్యాబ్ అందుకున్నారు. మత్తి తీక్షిక, గరికిపాటి రఘురాం, కొల్లిపర అక్షర, మార్తుల సూరజ్ కుమార్, మార్తుల సూర్య కిరణ్ రెడ్డి, మేకల యశస్వి పవన్ కుమార్, డొక్కు నవనీత్ కృష్ణ స్మార్ట్ వాచెస్, స్కై బ్యాగ్స్ అందుకున్నారు. మొత్తం 174 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు గెలుపొందారు. ప్రిన్సిపాల్ డి.సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుడిలో వెండి వస్తువులు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

- లక్షన్నర వెండి వస్తువులు, 20 కేజీల రాగి వైర్లు స్వాధీనం..

విశాలాంధ్ర - గుడివాడ : గుడి వాడ రూరల్ మండలం మల్లాయి పాలెం శివారు శ్రీకాళహస్తి కాలనీ, శ్రీదేవి నగర్ సాయిబాబా మందిరంలో చోరీకి గురైన వెండి వస్తువు లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం స్థానిక తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గుడివాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారి ధీరజ్ వినీల్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన శ్రీదేవి నగర్ లోని సాయిబాబా మందిరంలో జరిగిన దొంగతనం కేసులో నిందితుడు పప్పుల ప్రభు కుమార్ (19) ను వివిధ సాంకేతిక ఆధారాలు మరియు ఇతర సాక్ష్యాల ఆధారంగా ఎస్సై చంటిబాబు తన సిబ్బందితో ఈరోజు ఉదయం 11 గంట లకు నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్దనుండి 1 వెండి శఠ గోపం, 1 వెండి కిరీటం, 2 బాబా వెండి పాదుకలు, 1 డిజైన్ గల వెండి పళ్ళెం, 1 చిన్న వెండి పళ్ళెం మొత్తం రూ.1.5లక్షలు విలువ చేసే 1.400 కేజీల విలువ గలిగిన 13 రకాల వెండి వస్తువులతో పాటు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయానికి చెందిన సుమారు రూ. 50,000లు విలువచేసే 20 కిలోల రాగి వైరును నిందితుని వద్దనుండి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితునిపై గతంలో భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో, రాజానగరం పోలీస్ స్టేషన్లో కేసులు ఉన్నట్లు తెలిపారు.

త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

విశాలాంధ్ర - చల్లపల్లి : గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. లక్ష్మీపురం శివారు సాలిపేట ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో శుభ శుక్రవారం సందర్భంగా 12 గ్రామాల ఉపదేశికులు, విశ్వాసులు వందలాది మంది శిలువ మార్గంలో అనుసరించి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఆర్సీఎం చర్చి ఫాదర్ బి.రవికుమార్ ఆధ్వర్యంలో క్రీస్తు శాంతి సందేశాలను అందచేశారు. స్థానిక కోమలానగర్ సమీపంలోని మదర్ థెరిస్సా స్కూల్ నుంచి వందలాది మంది విశ్వాసులు సిలువ మార్గంలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి తోట బెర్నార్డ్ విశ్వాసులకు మజ్జిగ పంపిణీ చేశారు. మరియు దళ సభ్యులు ప్రార్ధనా గీతాలు ఆలపించారు.

కూచిపూడి : మొవ్వలోని ఆర్‌సీఎం చర్చ్ ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. పాపుల పరిరక్షణకై తన రక్తం ధారబోసి సిలువపై మరణించిన ప్రభువు మరలా లేచి వస్తారనే ఆశయంతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఫాదర్ పులపాకజాకబ్ ప్రసాద్ ఆధ్వర్యంలో చర్చి ప్రాంగణం నుంచి కూచిపూడి, పెదపూడి గ్రామాలలోని ప్రధాన రహదారి (ఆర్ అండ్ బి రోడ్డు)పై బహిరంగ శిలువ మార్గము నిర్వహించారు.కార్యక్రమంలో విశ్వాసులు, ఉపదేసిమాస్టర్లు, (మహిళలు), సంఘస్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెదపారుపూడి: గ్రామ గ్రామాన గుడ్ ఫ్రైడే వేడుకలు క్రైస్తవ సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో శుక్రవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని వెంట్రప్రగడ ఆర్సియం చర్చ్ ఫాదర్ బండి మరియు సాగర్ బాబు, సెక్రెడ్ హర్ట్ (ఇఎం) ప్రిన్సిపాల్ సిస్టర్ లూకె రోసెట్ ఆధ్వర్యంలో గుడివాడ విజయవాడ ఆర్ అండ్ బి రహదారిపై సిలువమార్గంలో భాగంగా గత 40 రోజులు పైబడి ఉప వాస ప్రార్ధనలు ముగింపు సందర్భంగా ప్రత్యేక పాటలు, ప్రత్యేక ప్రార్ధనలతో సిలువ మార్గం ముందుకు సాగింది. మండలములోని అన్ని గ్రామాల జపమాల దీక్షాపరులు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉయ్యూరు : గుడ్ ఫ్రైడే పండుగను మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. పలు గ్రామాల్లో సిలువ యాత్రను చేశారు. పట్టణంలో పలు చర్చిలు సిలువ యాత్ర నిర్వహించగా వందల మంది క్రిస్టియన్లు పలు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. మండలంలోని కల్వ పాముల కడవకొల్లు ముదునూరు దగ్గర గ్రామాల్లో శిలువ యాత్రలు జరిగాయి.

పమిడిముక్కల: ప్రేమ కరుణ త్యాగానికి ప్రతీక జీసస్ ని శిలువ వేసే క్రమంలో ఏసు పలికిన మాటలు మత పెద్దలు భక్తులకు వినిపించారు.గుడ్ ఫ్రైడే సంద ర్భంగా మండలంలోని మంటాడ కపిలేశ్వరపురం వీరంకిలాకు పమిడిముక్కల మేడూరు అగినపర్రు తదితర ప్రాంతాల్లో శిలువ యాత్ర కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. చర్చిలన్నీ కిట కిట లాడాయి.

విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో గుడ్‌ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం క్రైస్తవ సోదరులు పలు గ్రామాల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. విస్సన్నపేట ఆర్సీయం, సీఎస్ఐ సంస్థల ఆధ్వర్యంలో గ్రామంలో ప్రదర్శనలు జరిగాయి. కొండపర్వ, పుట్రేల, తాతకుంట్ల తదితర గ్రామాల్లోని ప్రార్ధనా మందిరాల్లో ప్రత్యేక ప్రార్ధనా కార్యక్రమాలు నిర్వహించారు. సమస్త మానవాళి కోసం క్రీస్తు చేసిన త్యాగాన్ని వివరిస్తూ మత పెద్దలు బోధనలు చేశారు.

విజయవాడ(పటమట): పాపుల రక్షణార్ధమై యేసుక్రీస్తు శిలువ మరణం పొందారని విజయవాడ కతోలిక పీఠం బిషప్ తెలగతోటి జోసఫ్ రాజారావు అన్నారు. గుడ్ ఫ్రైడే (పవిత్ర శుక్రవారం) సందర్భంగా శుక్రవారం మిట్ట మధ్యాహ్నం నిర్మలా కాన్వెంట్ దగ్గరలోని ప్రసిద్ధి చెందిన సెయింట్ పాల్స్ కథెడ్రల్ విచారణకర్తలు, మోన్సిన్యోర్ రెవ. ఫాదర్ ముప్పల ప్రసాద్ ఆధ్వర్యాన పటమటలో పరిశుద్ధ బహిరంగ సిలువమార్గం నిర్వహించారు. ఈ సందర్భంగా బిషప్ జోసఫ్ రాజారావు మాట్లాడుతూ పరిశుద్ధ సిలువ క్షమాగుణాన్ని, ప్రేమను, కరుణను తెలియజేస్తుందన్నారు. పాపులమైన మనందరి కోసం యేసుప్రభువు సిలువపై తన రక్తాన్ని చిందించి ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. అంతకు ముందు సెయింట్ పాల్స్ కథెడ్రల్ నుండి వందలాదిమంది భక్తులతో ప్రారంభమైన పరిశుద్ధ సిలువ మార్గం నిర్మలా కాన్వెంటు రోడ్డు మీదుగా పటమట ఎన్.టి.ఆర్. సర్కిల్, పంటకాలువ రోడ్, మారిస్టెల్లా కళాశాల ఇండోర్ స్టేడియం నుండి తిరిగి సెయింట్ పాల్స్ కథెడ్రల్ చేరుకొంది. దాదాపు 2 గంటలపాటు కొనసాగిన సిలువమార్గంలో క్రీస్తు కల్వరికొండపై శిలువ మోస్తూ అనుభవించిన శ్రమలను, కష్టాలను, పాటులను స్మరించుకొంటూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం మోన్సిన్యోర్ ఫాదర్ ముప్పల ప్రసాద్ భక్తులకు సిలువ యొక్క ప్రాధాన్యతను భక్తులకు తెలియజేయటంలో భక్తులు బారులు తీరి పవిత్ర సిలువను ముద్దాడారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పాల్స్ కథెడ్రల్ విచారణ సహాయ గురువు ఫాదర్ ఉపేంద్ర, ఫాదర్ వినోద్, మేరీ స్టెల్లా కళాశాల, నిర్మల హైస్కూల్ సిస్టర్స్, ఉపదేశి రెంటాల మరియన్న, సంఘ నాయకులు కోరుకొండ అశోక్ కుమార్, బండి బాబూరావు, పి.ఆర్. మోహనరావు, మధిర బెర్నాండ్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-కంచికచర్ల: అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయం లో అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు జరగవని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ టి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్ర వారం నాడు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఐదవ రోజు కంచికచర్ల పట్టణంలోని రాజ్యలక్ష్మి హెచ్ పి గ్యాస్ కంపెనీ లో మరియు జుజ్జూరు రోడ్డు లోని హెచ్ పి పెట్రోల్ బంక్ అవుట్ లెట్ నందు పనిచేస్తున్న సిబ్బందికి యాజమాన్యానికి అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాల గూర్చి తెలిపారు. అనంతరం వాటి నివారణ లో భాగంగా కొన్ని ప్రదర్శనలు కూడా నిర్వహించారు. అగ్ని ప్రమాదాలపై గల రకాలను గురించి తెలుపుతూ పెట్రోలు వినియోగంలో తీసుకోవలసి న జాగ్రత్తలు గురించి, డెమో ద్వారా చూపించడం జరిగిందన్నారు. రాజ్యలక్ష్మి హెచ్ పి గ్యాస్ కంపెనీ లో గ్యాస్ వినియాగదాలకు గ్యాస్ సిలిండర్ల మంటలు వ్యాపిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో డెమో చేసి చూపించారు. తదుపరి అక్కడివారికి కరపత్రాలను బ్రోచర్స్ ను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అగ్నిమాపక వారోత్స వాలు ఈనెల 20వ తేదీతో వారోత్సవాలు ముగిస్తా యని తెలిపారు. ముంబై ఓడరేవు నందు జరిగిన అగ్ని ప్రమాదమునందు దాదాపు 64 మంది అగ్నిమాపక సిబ్బంది తోపాటు వందల సంఖ్యలో ప్రజలు మృతిచెందడం జరిగిందని దీనికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి అగ్నిమాపక వారోత్సవాలను జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగు తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ఫైర్ ఆఫీసర్ టి శ్రీనివాస రావు, సిబ్బంది కె ప్రవీణ్ కుమార్, కె జయరాం, జి శేఖర్ బాబు, ఎం శ్రీనివాసరావు, షేక్ సుభాని, ఎస్ శ్రీనివాస్, జి జీవన్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ఆర్.ఎస్. బ్రదర్స్ 2వ షోరూమ్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : దక్షిణ భారత దేశంలోని కుటుంబాల లోని అన్ని తరాలవారి అభి రుచులనూ ప్రతిబింబించే విశ్వసనీయ బ్రాండ్ ఆర్.ఎస్. బ్రదర్స్ విజయ వాడలో రెండవ షోరూమ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా, జాతీయ అవార్డు గ్రహీత, సుప్రసిద్ధ నటీమణి కీర్తి సురేష్ విచ్చేసి, జ్యోతి ప్రజ్వల నతో మంగళప్రదమైన శు భారంభాన్ని అందించారు. అనంతరం ఆమె- ఆర్.ఎస్ బ్రదర్స్ వారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నెలకొల్పిన రెండవ షోరూమ్లోని వైవిధ్యభరిత మైన వస్త్రశ్రేణిని సందర్శించి, "విజయవాడ, ఆ పరిసరాల్లోని షాపింగ్ ప్రియులు ఈ మహత్తర అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రకాల వేడుకలకు అనువైన షాపింగ్ కోసం ఈ షోరూమ్ను తప్పక సంద ర్శించాలని, ఇక్కడి షాపింగ్ అను భూతిని గుర్తుండిపోయే ఘట్టంగా హృద యాల్లో పదిలపరచుకోవాల"ని అన్నారు. విజయవాడ బీసెంట్ రోడ్ క్రాస్, ఏలూరు రోడ్లో ఏప్రిల్ 18న శుభారంభం జరుపుకున్న ఆర్.ఎస్. బ్రదర్స్ సరికొత్త షోరూమ్- రానున్న పెళ్ళి సంబరాలకు ఆహ్లాదకరమైన కొత్త కలెక్షన్లను సిద్ధం చేసిందన్నారు. విలాసవంతమైన కంచిపట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు, పెట్టుడు చీరలు, నక్షత్రాల్లాగా అల్లిన లెహంగాలు, సొగసైన షెర్వాణీలు, ఉత్సవ కుర్తాలు, ముద్దుగా కనిపించే కిడ్స్వేర్... ఇలా ఎన్నో రకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆర్ ఎస్ బి . రిటైల్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్లు పి.వెంకటేశ్వర్లు, రాజమౌళి, టి.ప్రసాదరావు ఆంధ్ర ప్రదేశ్లో తమ బ్రాండ్ వేగంగా విస్తరిస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. కుటుంబానికి శ్రేష్ఠమైన, నాణ్యమైన దుస్తులను సాంస్కృతిక విలు వలు కలగలిపిన శైలిలో అందించాలన్నదే తమ లక్ష్యమని వారు తెలిపారు. విజయవాడ లోక్సభ సభ్యులు కేశినేని చిన్ని, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ నియోజకవర్గ సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, కార్పొ రేటర్ శ్రీ నెల్లిబండ్ల బాలాస్వామి ఈ ప్రారం భోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్.ఎస్. బ్రదర్స్ వారు తెలుగు రాష్ట్రాల్లో రిటైల్ రంగానికి అందిస్తున్న సేవల గురించి ప్రోత్సాహకరంగా ప్రసంగించారు.

మహోన్నత సేవామూర్తి మణిప్రభాకరరావు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చల్లపల్లి : మహోన్నత సేవామూర్తి మణిప్రభాకర రావు మాస్టారు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. వక్కలగడ్డ గ్రామంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొక్కిలిగడ్డ మణిప్రభాకరరావు ఇటీవల మృతిచెందగా శుక్రవారం ఎమ్మెల్యే వారి స్వగృహంలో మాస్టారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుని స్థాయిలో ఉత్తమ విద్యాబోధన అందించిన మణిప్రభాకరరావు సమాజంలోని నిరుపేద ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి ఫీజులు చెల్లిస్తూ ప్రోత్సహించి ఉన్నతస్థాయికి చేరుకునేలా సహకారం అందించటం స్ఫూర్తిదాయకమన్నారు. దాదాపు 150 మంది విద్యార్థులు మణిప్రభాకరరావు సహకారంతో ఉత్తమ విద్యావంతులుగా ఎదగటం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా విస్తృతరీతిలో సమాజసేవ చేశారనీ, క్రీడాపోటీలకు సహకారం అందించేవారని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ నేతలు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, మల్లు పెద్ది అజయ్ , టీడీపీ నేత పరిశె మౌళి, విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, మాస్టారి బంధుమిత్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర- నందిగామ: శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు ఇంటూరి సీతారామయ్య, మల్లేశ్వరి దంపతుల చేతుల మీదుగా అంగరంగ వైభవంగా శుక్రవారం రాత్రి కళ్యాణం నిర్వహించారు 19వ వార్షికోత్సవం సందర్భంగా మండల పరిధిలోని చెరువుకొమ్ముపాలెం లో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో స్వస్తిశ్రీ చాంద్రమానేన విశ్వవసు నామ సంవత్సరం లో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించారు స్వామివారికి పట్టు వస్త్రాలు వంశపారంపర్య ధర్మకర్తలు సమర్పించారు. స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో గ్రామ స్తులందరూ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా గుడ్ఫ్రైడే

విశాలాంధ్ర - గుడివాడ : క్రైస్తవులకు అత్యంత పవిత్రమైన గుడ్ఫ్రై డేను పట్టణంలో క్రైస్తవ విశ్వాసులు భక్తి శ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. స్థానిక ఏలూరురోడ్డులోని మౌంట్ కార్మెల్(ఆర్సిఎం) చర్చి ఫాదర్ గుజ్జుల మైఖేల్, సహాయ గురువు అందుగుల శ్రీకాంత్, స్థానిక కోతిబొమ్మ సెంటర్లోని అవిలాపూరి చిన్న తేరేజమ్మ (ఆర్సిఎం-2) దేవాలయంలో ఫాదర్ మందపాటి లూయిస్లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. శిలువ మార్గాన్ని పురీటవధుల్లో శిలువ పాటలతను ధ్యానిస్తూ ప్రత్యేక ప్రార్ధనతో పాల్గొన్నారు.

కళాకారులను ప్రోత్సహించాలి

ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో కళాకారులకు సన్మానం

విశాలాంధ్ర - చల్లపల్లి : కళాకారులను గౌరవించి ప్రోత్సహించటం అందరి బాధ్యత అని ఎన్టీఆర్ కళాపరిషత్ గౌరవ అధ్యక్షుడు, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని అన్నారు. స్థానిక ఎన్టీఆర్ పార్కులోని కళావేదికకు అనుసంధానంగా కళాకారుల సౌకర్యార్థం కళాపరిషత్ అధ్యక్షుడు బోలెం రామారావు నాగమణి దంపతులు సుమారు రూ. మూడు లక్షల వ్యయంతో నిర్మించిన మేకప్ రూమ్ సర్పంచ్ ముమ్మనేని నాని-మల్లీశ్వరి దంపతులు, ప్రముకులు నర్రా సాయిబాబు, ఆకుల స్వభూప్రసాద్ కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షుడు, ప్రముఖ రంగస్థల కళాకారుడు బోలెం రామారావు, పౌరాణికమేటి పుప్పాల వీరాంజనేయులు ఇటీవల బంగారునంది అవార్డులు స్వీకరించిన వారికి ముమ్మనేని నాని ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. పలువురు పురప్రముకులు రామారావును సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం కళాపరిషత్ ఆధ్వర్యంలో రంగస్థల కళాకారులు బెల్లంకొండ ఏడుకొండలు, వేముల సూరిబాబు, రాజులపాటి వీరాచారి, సుబ్బయ్య, మల్లం పల్లి రాంబాబు, హార్మోని.. వయోలనిస్టు డి.రమేష్, శర్మ, శ్రీరాం పూర్ణచంద్రరావు, సత్యనారా యణ, నారేపాలెం వేణు, కోలాటం గురువు వేముల అంకం బొట్లు, డప్పు కళా కారుడు చాట్రగడ్డ శ్రీనివాసుడు తదితర కళాకారులను పూల మాలలు దుశ్శాలు వాలతో ఘనంగా సత్కరించారు. ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, పైడిపాముల స్వప్న, ప్రముకులు అడ్డాడ ప్రసాద్బాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, దాసి సీతారామరాజు, పివి. మాధవేంద్రరావు, మీర్ రిజ్వాన్, కైతేపల్లి దాస్, ఉప్పల సాంబశివరావు, పరిశె మౌళి, బుల్లా కిషోర్, గువ్వాబత్తిన నాగేశ్వరరావు, కస్తూరి ప్రసాద్, గొర్రెపాటి పిచ్చేశ్వరరావు, బత్తుల ప్రసాద్, రావులపల్లి పండు, పోతుమర్తి నాగమణి తదితరులు పాల్గొన్నారు. పౌరాణిక కళాకారులు పలు పద్యాలను, ఏకపాత్రాభినయంలోని సన్నివేశాలను ఆలపించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : పెద్దవడ్లపూడిలో మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టీడీపీ నాయకులు అందజేశారు. శుక్రవారం ఆ గ్రామానికి చెందిన సాదం వెంకాయమ్మకి రూ.60 వేలు చెక్కును, మోపర్తి నాగేశ్వరావుకు రూ.37,878ల చెక్కును టీడీపీ నాయకులు అందజేశారు. సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. చెక్కులు అందజేసిన వారి రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి అవాది కిరణ్ చంద్, గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, సీనియర్ నాయకులు మాదాల రమేష్ బాబు, జాలాది సందీప్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, మినీగా వెంకటేష్, బొర్రా శ్రీకాంత్, గడ్డిపాటి సాంబశివరావు, కంచర్ల బద్రి, షేక్ బాజీ, బుర్రా ధనరాజ్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర- మంగళగిరి : క్రీస్తు సిలువ మరణాన్ని జ్ఞాపకం చేసుకుంటూ శుక్రవారం మంగళగిరి సైమన్ మెమోరియల్ ప్రేయర్ హాల్‌లో ప్రత్యేక ప్రార్థనలు శుక్రవారం జరిగాయి. క్రీస్తు మరణానికి ముందు పలికిన ఏడు మాటలపై ధ్యానం నిర్వహించారు. వాక్య సందేశకులుగా రెవరెండ్ జోసెఫ్ కొడమల, నేలపాటి డేవిడ్, కె.రూఫస్, ఎం.సుజాత, కె.కవిత ఉన్నారు. క్రీస్తు మార్గం ద్వారానే ప్రపంచ శాంతి వర్ధిల్లుతుందని అన్నారు. నోట్: ఈ వార్తకు యాడన అబ్లిగేషనం ఉంది. ఫోటోతో ప్రచురించగలరు.

నేడు ఆయుర్వేద వైద్య శిబిరం



విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గోరంట్లలోని అన్న పూర్ణ నగర్‌లో ఉన్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం సొసైటీ నందు ఈ నెల 19 శనివారం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు 'ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం' జరగనుందని ఆయుర్వేద అండ్ కేరళ పంచకర్మ వైద్య నిపుణులు డాక్టర్ కొండా వేంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిబిరం నందు కీళ్ళ నొప్పులు, డిస్క్ సమస్యలు, సయాటిక, పక్షవాతం, మోకాళ్ళ అరుగుదల, ఆస్తమా, ఎలర్జీలు, అధిక బరువు, చర్మ వ్యాధులు, సోరియాసిస్, పైల్స్, ఎయిడ్స్, వెన్నుపూస సంబంధిత సమస్యలు వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు ఉచితంగా మందులు ఇవ్వబడునన్నారు. గోరంట్ల, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని పొందాలని కోరారు.

సంక్షేమ బోర్డును కొనసాగించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : కార్మికుల శ్రేయస్సే లక్ష్యంగా సుదీర్ఘకాలం పోరాటం అనంతరం భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డును ప్రభుత్వం కొనసాగించాలని సిఐటీయూ తాడేపల్లి పట్టణ గౌరవ అధ్యక్షులు సిహెచ్ భుజంగరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మహానాడు రాజుభవన్‌లో బి.చంద్రశేఖర్ అధ్యక్షతన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భుజంగరావు మాట్లాడుతూ రాజధాని నిర్మాణ పనుల్లో స్థానిక కార్మికులకు అవకాశం కల్పించాలని కోరారు. సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే దాంట్లో భాగంగా మంత్రి నారా లోకేష్‌ను కలవడానికి వెళ్లాలని నిర్ణయించారు. కార్యక్రమంలో సాయి, వెంకటేశ్వర్లు, సుధాకర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని పట్టణంలోని మెయిన్ బజార్‌లో గల ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా వానపల్లి బ్రహ్మనాయుడు, ప్రధాన కార్యదర్శిగా బందెల దయాకర్, కోశాధికారిగా బత్తుల సాంబశివరావు, గౌరవాధ్యక్షులుగా కూరపాటి మురళి రాజు, ఉపాధ్యక్షులుగా షేక్ సుభాని, మట్టుకొయ్య కృష్ణ, బాపనపల్లి శ్రీనివాసరావులను ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నువ్వుల శ్రీహరి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.మల్లేశ్వరరావు, కార్యదర్శులుగా దొప్పలపూడి రాము, మెడకాయల మస్తాన్, మంచికలపూడి సిరిబాబు, సహాయ కార్యదర్శులుగా చదలవాడ సాయి చంద్, నాయుడు నాగరాజు, గండికోట దుర్గారావులను ఎన్నుకున్నారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా శిరందాసు విజయ భాస్కర్, విదేల సాయి శ్రీనివాస్, కె.అభిరామ్ కృష్ణారెడ్డి, ఎం.శివనాగిరెడ్డి, బత్తెన శ్రీనివాసరావు, ఆరేపల్లి రాజు, వేముల రాంబాబు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, మద్దెల కిషోర్, ఉద్దంటి రమేష్, పి.రమేష్, కె.వెంకటేష్, శివరాత్రి శ్రీనివాసరావు, బందారు సాంబ, సాయి కృష్ణ, చిన్ని కాజాలను ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారులుగా కొలికిపూడి రూఫస్, శిరందాసు నాగార్జున, త్రిపురమల్లు సతీష్, ఎన్వి శివన్నారాయణ, గోరంట్ల లక్ష్మీనారాయణ, శిరందాసు శ్రీనివాసరావు, ఈపూరి రాజారత్నం, ఐ.వెంకటేశ్వరరెడ్డి, అన్నవరపు ప్రభాకర్‌లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

జర్నలిస్టు సమస్యలపై ఐక్యంగా ముందుకు: మంగళగిరిలో దీర్ఘకాలంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులందరినీ ఏకతాటిపైకి నడిపించి ఐక్యంగా కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన మంగళగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వానపల్లి బ్రహ్మనాయుడు, ప్రధాన కార్యదర్శి బందెల దయాకర్‌లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తామన్నారు. ఇందులో ప్రధానంగా ఇళ్ల స్థలాల సాధన, హెల్త్ ఇన్సూరెన్స్, జర్నలిస్ట్ పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ, ప్రమాద బీమా వంటి తదితర ప్రయోజనాలను పొందేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టులు ఇబ్బందుల్లో ఉంటే సహాయం అందించేందుకు ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. మరికొద్ది రోజుల్లో ఐటీ విద్యా శాఖల మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్‌ను నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఆధ్వర్యంలో జర్నలిస్టులు అందరూ మర్యాదపూర్వకంగా కలవడం జరుగుతుందని తెలిపారు.

రూ.కోటి చెల్లించి భూ సమీకరణకు వెళ్లాలి

విశాలాంధ్ర-తాడికొండ : అమరావతి రాజధాని అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడతగా భూ సమీకరణకు వెళుతుందని అయితే రైతుకు ఎకరాకు రూ.కోటి చెల్లించి భూ సమీకరణకు వెళ్లాలని ఆంధ్ర రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జంజనం కోటేశ్వరరావు కోరారు. నిడుముక్కల గ్రామంలోని తన స్వగృహంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కోటేశ్వరరావు మాట్లాడారు. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్ర ప్రజలకు రాజధాని అవసరం ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రైతుల వద్ద నుంచి 36 వేల ఎకరాలను భూ సమీకరణ కింద తీసుకొందని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. తిరిగి 2024లో అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీ మరల భూ సమీకరణకు సిద్ధమైందని అన్నారు. ప్రభుత్వ అసమర్థ నిర్ణయాల వల్ల భూమిని నమ్ముకొని ఉన్న రైతు నష్టపోతున్నాడని వాపోయారు. రైతు భూమిని అడ్డం పెట్టుకొని ప్రభుత్వం వ్యాపారం చేస్తుందని ధ్వజమెత్తారు. ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలన్నారు. గ్రామాలలో రైతులతో సమావేశం నిర్వహించి వారి అదృష్టం మేరకు భూ సమీకరణకు వెళ్లాలని లేకుంటే ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితి వస్తుందని విమర్శించారు. ఏఆర్ఎస్ పార్టీ రైతులు పక్షాన పోరాడుతుందని స్పష్టంచేశారు.

ముట్టడి నాటకం ఆవిష్కరణ

విశాలాంధ్ర-తెనాలి : ప్రజా ప్రశంసలనందుకున్న ముట్టడి పి.ప్రకాష్ రచించిన విప్లవాత్మక నాటకం ముట్టడి పుస్తకాన్ని ప్రముఖ కమ్యూనిస్టు పార్టీ నాయకులు (లిబరేషన్) ఎం.పి. రాందేవ్ ఆవిష్కరించారు. తెనాలి నందులపేట సీనియర్ సిటిజన్స్ హాలులో ఆవిష్కరణ సభ జరిగింది. సభకు పట్టణ రంగస్థల కళాకారుల సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు గరికపాటి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఆవిష్కరణ చేసిన రాందేవ్ మాట్లాడుతూ తరతరాలుగా దోపిడి వ్యవస్థలో నలిగిపోయిన పేదల బాధల గాథలను నాటకంలో మలచి వాటి పరిష్కారం కోసం ప్రజలు ముట్టడించాలని తద్వారా విముక్తి ప్రజలు పొందుతారనే యితివృత్తంతో రాసిన నాటకం ముట్టడి అన్నారు. నాటకం ముద్రణ కాకముందే వందలాది ప్రదర్శనలకు నోచుకొని ప్రజల్లో మార్పు తెచ్చిందన్నారు. సినీ నిర్మాత, దర్శకులు దిలీప్ రాజా నాటకంలోని సంభాషణలు చెప్పి నాటకం గొప్పతనాన్ని చాటి చెప్పారు. రచయిత ప్రకాష్ తన నాటకాలను రచించి పరిషత్తుల్లో బహుమతులు అందుకున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కందుకూరి వీరేశలింగం పంతులు అవార్డును కూడా ఆయన పొందారని చెప్పారు. నటుడు, దర్శకుడు కనపర్తి బాబూరావు వివిధ పాత్రల స్వభావాన్ని చాటిచెప్పారు. రచయిత ప్రకాష్ నాటక రచనల ఆవశ్యకతను వివరించారు. సభలో ఇస్కఫ్ నాయకులు కనపర్తి అబ్రహం లింకన్, బెనహర్, ఆంధ్ర ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ, రచయితలు, కళాకారులు, సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

విశాలాంధ్ర-తాడికొండ : క్రైస్తవుల పర్వదినం గుడ్ ఫ్రైడే భక్తిశ్రద్ధలతో జరిగింది. క్రైస్తవులు ఉపవాస ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు గురించి ప్రసంగించారు. తెలుగు బాప్టిస్ట్ చర్చ్, లూథరన్ చర్చ్, ఆర్సీఎం, హోసన్న మందిర్, బిలీవర్స్ చర్చిలలో ఉపవాస ప్రార్థనలు జరిగాయి. పాపుల కోసం ఏసుక్రీస్తు సిలువలో మరణించారని తెలిపారు.

డీఎస్సీ పరీక్షకు ఉచిత అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పోటీ పరీక్షలకు నాలుగున్నర దశాబ్దాల అనుభవం గడించిన కాంపిటీషన్ సక్సెస్ కాలేజ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భర్తీ చేయబోతున్న 16,347 ఉపాధ్యాయ పోస్టులకు సంబంధించి 'డీఎస్సీ పరీక్ష' ప్రిపరేషన్ అభ్యర్థులకు ఉచిత అవగాహన సదస్సు ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ టి.ఎస్.రామన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక బ్రాడీపేట 2/11లో గల కాంపిటీషన్ సక్సెస్ కాలేజీ సమావేశ మందిరంలో జరిగే ఈ అవగాహన సదస్సులో మాజీ శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు ముఖ్యఅతిథిగా, ముఖ్యవక్తగా పాల్గొని సిలబస్, ప్రిపరేషన్, మొదలు అంశాలపై టిప్స్ అందిస్తూ అవగాహన కల్పిస్తారని చెప్పారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావుతో పాటు నిష్ణాతులైన అధ్యాపక బృందం కోటేశ్వరరావు, వెంకట్, సురేష్ తదితరులు పాల్గొంటారన్నారు. అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వారోత్సవాలు సందర్భంగా భారతీయ జనతా మాజ్దూర్ సెల్ గుంటూరు జిల్లా అధ్యక్షులు బందారు వెంకటరమణ అధ్యర్యంలో తాడేపల్లి కృష్ణ కెనాల్ రైల్వే స్టేషన్ గేట్ దగ్గర ప్యారి కంపెనీ కాలనీలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భారతీయ జనతా మాజ్దూర్ సెల్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖలీఫా తుల్లా బాషా పాల్గొని పనిచేసిన పూర్వ కార్మికులకు అల్పాఆహారాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతిఒక్కరు ముందుకు తీసుకుని వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం భారతీయ జనతా మాజ్దూర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ ఖాజా అలి, తదితరులు పాల్గొన్నారు.

నాటక రంగ సంచలనం బళ్ళారి రాఘవ

విశాలాంధ్ర-తెనాలి : వినోదమే ప్రేక్షకుడ్ని వెదుక్కుంటూ ఇంటికి వచ్చి పలకరిస్తున్న రోజుల్లో రంగులు తప్ప పొంగులు లేని రంగస్థలం తనే ప్రేక్షకుడ్ని స్టేజి (వేదిక) వరకు రప్పించేందుకు జరిగిన అసమానమైన కృషిలో బళ్ళారి రాఘవ కీలకపాత్ర పోషించారని ఇస్కఫ్ నాయకురాలు శ్రీదేవి చెప్పారు. గాంధీనగర్ ఇస్కఫ్ సమావేశ హాలులో అభ్యుదయ కళాసమితి, తెనాలి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన బళ్ళారి రాఘవ వర్ధంతి సభలో ఆమె నివాళులర్పించారు. సభకు ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, ఆధునిక నాటక రంగానికి సంపూర్ణత్వాన్ని ఆపాదించి స్వీయప్రతిభా విశేషాలతో ఒక ప్రజ్వలమైన వెలుగు ప్రసాదించిన మహానటుడు బళ్ళారి రాఘవ అన్నారు. రాఘవ పేరు చెప్పగానే నాటక రంగంలో ప్రవేశమున్న ఎవరికైనా తెలుగు నాటక రంగం పూర్వవైభవం స్ఫురణకు రాక తప్పదన్నారు. తెలుగు రంగస్థలానికి కొత్తకళలు ప్రవేశపెట్టి కీర్తి తోరణాలు సంతరించి పెట్టారన్నారు. బళ్ళారి రాఘవ తెలుగు నాటక రంగానికి పెద్దబాలశిక్ష అన్నారు. బళ్ళారి రాఘవ తెలుగు నాటక రంగంలోనే కాక విదేశాలలో ఆంగ్ల నాటకాలలో కూడా నటించి భారతదేశానికే పేరు ప్రతిష్ఠలు తెచ్చారని చెప్పారు. షేక్స్పియర్ సృష్టించిన ఒడెల్లో, హామ్లెట్, షైలాక్ వంటి పాత్రలను పోషించి ఆంగ్లేయుల ప్రశంసలు, అవార్డులు అందుకున్న మహోన్నత నటుడన్నారు. ప్రఖ్యాత నాటకకర్త బెర్నార్డ్‌షా నాటకాన్ని చూసి ప్రశంసించారని చెప్పారు. నిర్వాహకుడు వెనిగళ్ళ ప్రసాద్ (శివాజి ప్రెస్) మాట్లాడుతూ రాఘవ గొప్ప రచయిత, విమర్శకుడు అన్నారు. బళ్ళారి రాఘవ నాటకాన్ని మహాత్మాగాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్‌లు చూసి ప్రశంసించడం గొప్పతనంగా పేర్కొన్నారు. ఆంధ్రనాటక రంగాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్ళిన మహానటుడు బళ్ళారి రాఘవ అని చెప్పారు. బళ్ళారి రాఘవ కృషిని వారు జాతికందించిన ఫలాలను నేటి తరానికి విశదంగా తెలియజేయాల్సిన అవసరం వుందన్నారు. పిల్లల పాఠ్యపుస్తకాలలో రాఘవ చరిత్రను చేర్చాలన్నారు. పాఠశాల పిల్లలు తప్పక చదవాల్సిన అంశాలుగా ఇలాంటి మహనీయుల విశేష సేవలు చేర్చాలని పోరాడిన రాఘవ 1946 ఏప్రిల్ 16న పరమపదించారని అన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సభలో కళాకారులు, సాహితీ పరులు పాల్గొన్నారు.

పంబజోడు అందజేత

విశాలాంధ్ర - దాచేపల్లి : శ్రీవీర్ల అంకమ్మ తల్లి దేవస్థానం కొలుపుల తిరునాళ్ళ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆలయానికి ఉపయోగపడే పంబజోడును భక్తులు చేయించి శుక్రవారం కమిటీ సభ్యులకు అందజేశారు. తుంగ ఉదయకుమార్, తుంగ రాము కలిసి రూ 20 వేలతో తయారు చేయించి ఆలయానికి ఇచ్చారు. దాంతో ఆ ఇద్దరు భక్తులను కమిటీ సభ్యులు అభినందించి సత్కరించారు.

అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్

విశాలాంధ్ర-యడ్లపాడు: అగ్నిమాపక శాఖ వారోత్సవాలలో ఐదో రోజైన శుక్రవారం చిలకలూరిపేట అగ్నిమాపక అధికారి ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొండవీడు వద్ద గల 'జిందాల్ పవర్ ప్లాంట్' నందు యాజమాన్యానికి, సిబ్బందికి కరపత్రాలను పంపిణీ చేసి ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఆర్.మాణిక్యరావు, లీడింగ్ ఫైర్ మాన్ ఎస్.వెంకయ్య, పవన్ కుమార్, రాజు, కరీముల్లా పాల్గొన్నారు.

టీటీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురంలో ఉన్న 81వ బూత్ ప్రాంతంలో శుక్రవారం టీడీపీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. పార్టీ ఎస్సీ విభాగం సీనియరు నాయకుడు పట్టెపు సుందరరావు ఆధ్వర్యంలో 50 మందికి పైగా వాటిని ఇచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

ప్రపంచానికి శాంతి దూత క్రీస్తు

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ సహా గ్రామీణ మండలం అంతటా శుభ శుక్రవారం (గుడ్ ఫ్రైడే) వేడుకలను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని చర్చిల్లో పాస్టర్లు ప్రసంగిస్తూ శాంతియుత సమాజం కోసం, మానవ ప్రపంచానికి సన్మార్గ జీవనాన్ని తెలియజేయడం కోసం ఏసుక్రీస్తు శిలువనెక్కి రక్తాన్ని చిందించినట్లు చెప్పారు. త్యాగానికి ప్రతీక అయిన ఆ ఏసు ప్రభువు ప్రపంచ మానవాళి అభ్యుదయానికి ఎంతో దోహద పడినట్లు తెలిపారు. తన శరీరంలోకి మేకులు దించిన సమయంలో కూడా ఆయన శాంతినే ప్రభోదించినట్లు గుర్తు చేశారు. దయ, కరుణ, క్షమాపణ వంటి సద్గుణాలు కలిగిన ఆయన మనకు ఎంతో స్ఫూర్తి దూత అన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర - పిడుగురాళ్ల: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో చైతన్యం కల్పించేలా పిడుగురాళ్ల అగ్నిమాపక శాఖ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం పట్టణంలోని హెచ్.పీ గ్యాస్ కార్యాలయం, శ్రీ వెంకటేశ్వర హెచ్ పి పెట్రోల్ బంకు, జానపాడు గ్రామంలోని సూర్య డెకో ప్రొడక్షన్ ఇండస్ట్రీలో మాక్ డ్రిల్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల అగ్నిమాపక అధికారి కె. శ్రీనివాసరావు, బి.పేరారెడ్డి, యు.రామవర ప్రసాద్, కె.చంద్రశేఖర్, అగ్ని మాపక సిబ్బంది పి.వి . సుబ్బారావు ఎస్. శ్రీనివాసరెడ్డి, బి.వెంకటేశ్వర్లు నాయక్, కె. రామారావులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల గోడపత్రికల ఆవిష్కరణ

విశాలాంధ్ర - వినుకొండ : అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) 17వ జాతీయ మహాసభలు తిరుపతి నగరంలో మే నెల 15నుంచి 18వరకు ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల గోడ పత్రికలు శుక్రవారం వినుకొండ శివయ్య భవన్ సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి దారి వేముల మరియబాబు మాట్లాడుతూ. అఖిల భారత యువజన సమైక్య 1959 మే 3న ఆవిర్భవించిందని, ఆనాటి నుండి ఈనాటి వరకు ఈ దేశంలో యువతి, యువకులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిందని అన్నారు. దేశంలో 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించడంలో ఏఐవైఎఫ్ పోరాటం చేసిందన్నారు. ప్రభుత్వ కార్యాల యాల్లో జరుగుతున్న అవినీతిపై అవినీతి అంతం ఏఐవైఎఫ్ పంతంగా ప్రతిజ్ఞ చేసి ఎన్నో విరోచిత పోరాటాలు చేసిందని, అటువంటి ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు తిరుపతిలో జరు గుతుందని దీనికి వినుకొండ నుంచి యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు భాస్కర్, ప్రసాద్, సుభాని, ఎస్.కె.వలీ, మస్తాన్, చంటి, వెంకటే శ్వర్లు, మల్లికార్జున, గౌస్ పాల్గొన్నారు.

ఆయుష్ ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పెదకూరపాడు: బెల్లంకొండ మండలం ఆర్‌సీఎం చర్చ్‌లో గుడ్ ఫ్రైడే సందర్భంగా డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఆయుష్ వైద్యాధికారి ఆధ్వర్యంలో వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు, వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఎండాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, తీసుకోవాల్సిన ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఎండలో బయట తిరిగరాదని, మసాలా, పలావు, వేపుడు చేసిన ఆహారం తీసుకోకూడదని వెల్లడించారు. తెల్లటి కాటన్ దుస్తులు, వదులుగా ఉండే ధరించాలన్నారు. చర్చికి వచ్చిన వారంద రికీ వైద్య పరీక్షలు నిర్వహించి వడదెబ్బ నివారణ గురించి, వ్యాధు లకు, వ్యాధి నిరోధక శక్తి పెంచడానికి ఆయుష్ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాదరావు, పాస్టర్ గద్దపర్తి బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయుష్ మందులను పంపిణీ చేశారు. మేరీ కుమారి గ్రామ పెద్దలు, ఆయుష్ సిబ్బంది భూక్య హనుమంతరావు నాయక్, యోగా టీచర్లు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర - వినుకొండ : అగ్ని మాపక వారోత్సవాలు సంద ర్భంగా ఐదవ రోజు పట్టణంలోని రిలయన్స్ పెట్రోల్ బంకు నందు సిబ్బందికి సాధారణంగా పెట్రోల్ బంకులలో సంభ వించు ఆయిల్ ఫైర్స్ నుండి ఏ విధంగా బయటపడాలి అనేది అగ్నిమాపక పరికర ములైన సి. ఓ 2, డీసీపీ ఎక్స్టింగ్ విషర్స్ ఉపయోగించి అవగాహన కల్పించారు. పెట్రోల్ బంకులలో పని చేసే ప్రతి ఒక్క సిబ్బంది అగ్నిమాపక పరికరాలు యొక్క కనీస పరిజ్ఞానం కలిగి ఉండాలని కేంద్ర అధికారి తెలిపారు. వినుకొండ అగ్ని మాపక కేంద్ర అధికారి బి. నాగేశ్వరరావు, లీడింగ్ ఫైర్ మాన్ కే. శ్రీనివాసరావు, డ్రైవర్ మరియు ఆపరేటర్స్ ఎస్వి, రమణారెడ్డి, కె. రవికుమార్, ఫైర్ మాన్స్ ఎస్ .కేశవ బాబు పాల్గొన్నారు.

రూ.50 లక్షలతో దర్గా అభివృద్ధి

విశాలాంధ్ర - దాచే పల్లి : సమాజాన్ని సన్మార్గంలో నడిపించేందుకు ఎందరో మహానుభావులు మన పుణ్యభూమిలో జన్మించారు. కుల, మతాలతో సంబంధం లేకుండా మానవుల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేందుకు, సామరస్యాన్ని నెలకొల్పేం దుకు వారంతా ప్రేమతత్వాన్ని చాటారు. దాంతో నేటికీ వారిని దైవ స్వరూపులుగా ప్రజలు కొలుస్తున్నారు. అందులో నడికుడిలోని పీరుసాబీ ఒకరు.. ఆమె దర్గాను నడికూడి పారిశ్రామిక వాడకు చెందిన ముగ్గు మిల్లు వ్యాపారి సయ్యద్ సైజ్జాన్ రూ.50 లక్షలకు పైగా వెచ్చించి నిర్మించారు. మరి కొన్ని అభివృద్ధి పనులు కూడా తాజాగా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం దర్గాకు భక్తులు, మహిళలు తొలుత వచ్చి తమ మొక్కులు తీర్చుకున్నారు. వారిలో దాచేపల్లికి చెందిన షేక్ పీర్ అహమ్మద్, అఫ్రా సుల్తానా దంపతుల కుమారుడు షేక్ నవాజ్ పీర్ అనే నామకరణంతో పాటు అన్న ప్రాసన చేసి తమ మొక్కును చెల్లించుకున్నారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా నిర్మాణ దాత సయ్యద్ సైజ్జాన్, వీరమళ్ళ రమేష్, మస్తాన్ వలీ, జాకీర్ హుస్సేన్, షేక్ గోల్డ్ జానీబాష, శిలార్, రహిమాన్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

విశాలాంధ్ర - రెంటచింతల: క్రీస్తుకు సిలువ వేసే గుడ్ ఫ్రైడే ప్రార్థనలు మండల వ్యాప్తంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరిగాయి. క్రీస్తును స్తుతిస్తూ సామూహిక ప్రార్థనలు చేశారు. ప్రభువు మానవాళికి ఇచ్చిన సందేశాన్ని పాస్టర్లు చదివి వినిపించారు. లోక రక్షకుడైన క్రీస్తు.. సర్వ మానవపాప విముక్తి కోసం సిలువ మరణం పొందిన రోజును శుభ శుక్రవారంగా పేర్కొంటూ క్రైస్తవ విశ్వాసులందరూ ప్రత్యేక ప్రార్థనలు చేసి కరుణామయుడు సిలువ మోసిన రోజును స్మరించారు. గుడ్ ఫ్రైడే పురస్కరిం చుకుని రెంటచింతలలోని కానుకమాత దేవాలయం, లూథరన్ చర్చిలతో పాటు పలు గ్రామాల్లోని క్రైస్తవ మందిరాలలో విశ్వాసులు ప్రత్యేక ఆరాధనలు చేశారు. మానవులు చేసిన పాపాలను తాను భరిస్తూ సిలువపై ప్రాణాలను అర్పించి త్యాగాన్ని చాటిన ఏసుక్రీస్తును స్తోత్ర గీతాలతో కీర్తిస్తూ సిలువ ధ్యానాన్ని పఠించారు. ఈ సందర్భంగా కానుకమాత దేవాలయం ప్రాంగణంలో క్రీస్తు సిలువ మార్గ దృశ్యా లను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. లూథరన్ చర్చిలో పాస్టర్ దేగల దేవా నంద్, కానుకమాత దేవాలయంలో విచారణ గురువు వై యల్ మర్రెడ్డి గుడ్ ఫ్రైడే ప్రాధాన్యతను వివరించారు. వారు క్రీస్తుకు సిలువ వేసే వృత్తాం తాన్ని వివరిస్తూ ఈ పండుగ దేవునికి మానవుడికి గల ప్రేమ సంబంధాన్ని చాటుతుందన్నారు. దేవుడి మార్గం ఎంచుకోవాలని బైబిల్ వాక్యాలను పఠించారు.

నిఖిల్ ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పట్టణం లోని లూథరన్ చర్చ్‌లో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని తనయుడు నిఖిల్ బాబు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహిం చారు. ఐలాండ్ సెంటర్ లోని క్రీస్తు మందిరంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిఖిల్ బాబుకు చర్చి కమిటీ పెద్దలు ఘన స్వాగతం పలికారు. త్యాగానికి ప్రతి రూపమైన గుడ్ ఫ్రైడే ప్రపంచానికి క్రీస్తు చేసిన త్యాగాలను తెలియ జేస్తుందని ఆయన చూపిన శాంతి మార్గం ప్రతిఒక్కరికి ఆదర్శం అని నిఖిల్ బాబు గుర్తు చేశారు. క్రైస్తవ సోదర సోదరీమణులకు నిఖిల్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం క్రైస్తవ బోధకుల నుంచి ఆశీస్సులు అందుకున్నారు. యార్డ్ చైర్మన్ తురక వీరాస్వామి, పార్టీ నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, పిల్లి చెన్నారావు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

గుడ్ ఫ్రైడే వేడుకలు

విశాలాంధ్ర-దుర్గి: మండలంలోని వివిధ చర్చిలలో క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రమల ధ్యాన కాలంలో క్రై స్తవులు మాలాధారణ ధరించి 40 రోజులు ఉపవాస ధ్యానప్రార్ధన లు చేసిన చివరి రోజున గు డ్ ఫ్రైడే జరుపుకున్నారు. . యే సు ప్రభువును సిలువ పై వ్రేలాడ దీసి వేదన బాధలకు గురిచేసిన సందర్భంగా, యేసు సిలువ పై ఏడు మా టలు పలికి తన ఆత్మ ను తన తండ్రికి అప్పగించారని పాస్టర్ యోహాను సందేశం ఇచ్చారు. చివరగా ముగింపు ప్రార్ధన చేసి ఆశీర్వదించారు..

136వ రోజుకు దీక్షలు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావల సిన బకాయిల కోసం చేస్తున్న రిలే దీక్షలు శుక్రవారం నాటికి 136 రోజులకు చేరుకున్నాయి. దీక్షల్లో టి.దుర్గా భవాని, వై.రమాదేవి, ఎం.శారద, ఎస్కే విమాంబి, డి.రమణ కూర్చున్నారు. దీక్షలను సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, కె.ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం ఎందుకు వెనకడిగేస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి సమస్య పరిష్కారానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ రాయల్, ఎస్కే బాషా, వై.సుబ్బారావు, కె.అగ్గయ్య, టి.నాగేశ్వరరావు, వి.వెంకటేశ్వరరావు, కె.అంకమ్మ, ఏడుకొండలు, ఈ.శారమ్మ, బి.సూర్యప్రకాశ్రావు, వై.సాంబయ్య, ఎం.గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ నుంచి ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 19వ తేదీ ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ నుంచి శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం వరకు ర్యాలీ జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీ అనంతరం 10 గంటలకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఫోటో ఎగ్జిబిషన్, స్టాల్స్ ప్రదర్శన, ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రెటరీ కె.విజయానంద్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్, జిల్లా కలెక్టర్ కె.నాగలక్ష్మీ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు.

జాషువా సమాధిని దర్శించిన డొక్కా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈస్టర్ పర్వ దినం పురస్కరించుకొని ఆనందపేటలోని మహా కవి గుర్రం జాషువా సమాధిని మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్ దర్శించారు. ఈ సందర్భంగా జాషువా సమాధికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మాదిగ జనసేవ సమితి నాయకులు అత్తోట జోసఫ్ కుమార్, హైకోర్టు అడ్వకేట్ గద్దం ఎలీషా, సెక్రెటరీ అప్పారావు, దాసరి జాన్‌బాబు, సొపాటి రమేష్, కడియం జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

గుడ్ ఫ్రైడే వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : మండల పరిధిలోని నులకపేట ఆర్సీఎం చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్సీఎం సంఘస్తులు ఏసుక్రీస్తు మరణానికి సంబంధించి ఘట్టాలు సిలువ మార్గం ద్వారా నాటక ప్రదర్శన ప్రదర్శించారు. ప్రకాష్ నగర్‌లోని ఆర్సీఎం దేవాలయం నుంచి అన్నమ దేవాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువులు ఫాదర్ దాసయ్య, పాపయ్య, సిస్టర్ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రపంచ అద్భుతాలలో ప్రసిద్ధి చెందిన 'చార్లీచాప్లిన్'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ అద్భుతాలలో చార్లీచాప్లిన్ ప్రసిద్ధి చెందారని ప్రముఖ మధుమేహ వ్యాధి నిపుణులు డాక్టర్ వివి రామ్‌కుమార్ అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో హాస్యవల్లరి బృంద సభ్యుల ఆధ్వర్యంలో చార్లీచాప్లిన్ జయంతి సందర్భంగా 'చార్లీచాప్లిన్ సినిమాలు- మానవతావాదం'అన్న అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చార్లీచాప్లిన్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ వివి రామ్‌కుమార్ మాట్లాడుతూ చార్లీచాప్లిన్ ఒక మేధాయుతమైన దృశ్యమాధ్యమని, అతను విభిన్నమైన కళాకారుడన్నారు. అనేక కళల్లో నిష్ణాతుడైన ఒక ప్రసిద్ధ బహురూపి అని కొనియాడారు. అమాయకుడిలా తెరమీద కనిపించే చార్లీచాప్లిన్ ఒక విదూషకునిగా, రచయితగా, గాయకుడని స్పష్టంచేశారు. హ్యూమర్ క్లబ్ కన్వీనర్ ఆర్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చార్లీచాప్లిన్ తీసిన వివిధ చిత్రాలలో కొన్ని వందల హాస్య సన్నివేశాలను, హాస్యహావ భావాలను, ముఖకవళికలను, భంగిమలను సృష్టించాడన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వీఎల్ ప్రసాద్, వివి రావులు పాల్గొన్నారు.

కేఎల్‌యూలో ప్రపంచ వారసత్వ దినోత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లి: ఏ దేశం మూలాలను, ఉనికిని తెలుసుకోవాలన్నా వాటి సంస్కృతీ, వారసత్వాలే మూలాధారాలని నెల్లూరు జిల్లా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎన్.వి.రమణ అన్నారు. వరల్డ్ హెరిటేజ్ డే సందర్భంగా కె.ఎల్.యూనివర్సిటీ బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగం ఆధ్వర్యంలో వికసిత భారత్-భారతీయ వారసత్వం-సంస్కృతి అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు అయిదువేల సంవత్సరాల సంస్కృతీ, వారసత్వ, నాగరికతలు కలిగిన అఖండ భారతదేశం గొప్పతనాన్ని ఈ దేశ పౌరులుగా తెలుసుకోవడం నేటి యువతరం కనీస బాధ్యత అన్నారు. ప్రపంచంలో భారతీయ సంస్కృతికి ఒక విశిష్ట స్థానంవుందని, మానవ సంబంధాలను, మానవతా విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన సంస్కృతి భారతీయ సంస్కృతి అన్నారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన పురావస్తుశాఖ మరియు మ్యూజియంస్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.స్వామి నాయక్ మాట్లాడుతూ మన దేశ సంస్కృతికి గుర్తుగా వున్న ఎన్నో కళాఖండాలు, శిల్పాలు, చిత్రలేఖనాలు, కట్టడాలను, స్థూపాలను, ఆలయాలను, చిహ్నాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వందల కోట్లతో పరిరక్షిస్తున్నాయన్నారు. ఆదిమ మానవుడి నుండి ఆధునిక మానవుడి వరకు వారి జీవన పయనంలో చోటుచేసుకున్న అనేక ఘట్టాలకు సంబంధించిన ఆధారాలను బాపు మ్యూజియం భద్రంగా పరిరక్షిస్తోందన్నారు. వివిధ మత సంస్కృతులకు సంబంధించిన శాసనాలు, పనిముట్లు, చైనా, రోమన్ కళాఖండాలు ఇప్పటికీ భద్రంగా ప్రభుత్వాలు కాపాడుతున్నాయన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న ఆంధ్ర లొయోలా కళాశాల విశ్రాంత ఉపప్రాచార్యులు డాక్టర్. గుమ్మా సాంబశివ రావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో వర్ణించబడిన వివాహ, కుటుంబ, రాజకీయ, జానపద, నాట్య, నాటక, సంగీత సంస్కృతులను గురించి సోదాహరణంగా వివరించారు. సభకు అధ్యక్షత వహించిన బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగం అధిపతి డాక్టర్ బి.శివనాగయ్య మాట్లాడుతూ యునెస్కో అధికారకంగా ప్రతియేడు ఏప్రిల్ 18న ప్రపంచ వారసత్వ దినోత్సవంగా ప్రకటించిందనీ, ఐ.ఏ.ఎస్ పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఇలాంటి విషయాలపై అవగాహన చాలా అవసరమన్నారు. భారతీయ వారసత్వం నుండి వివిధ వాదాల వరకు, అమ్మ భాష నుండి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వరకు, సానుకూల దృక్పథం నుండి సేవా దృక్పథం వరకు వున్న అనేక విషయాలపై విద్యార్థులకు నిష్ణాతుల చేత సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి. పార్థసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, విభాగ ఉప అధిపతి డాక్టర్.కె. అనిల్ కుమార్, డాక్టర్ అద్దంకి ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల అంశంలో ప్రభుత్వ తీరు ఆందోళనకరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : కృష్ణా జలాల పంపకం వివాద విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఆందోళనకరమని, మిగులు జలాల వాడకం విషయంలో మనకు ఉన్న హక్కుపై ప్రభుత్వం గట్టి వాదనలు వినిపించలేకపోతుందని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో 'కృష్ణా జలాల పంపిణీ-రాష్ట్రానికి అన్యాయం' అన్న అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విశ్లేషకులు ఇ.చంద్రయ్య మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ చేపట్టే ప్రతి ప్రాజెక్టుపై ఎగువన ఉన్న తెలంగాణ ప్రభుత్వం కెఆర్ఎంబిలోనూ, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు ఫిర్యాదులు చేస్తూనే ఉందన్నారు. ఇప్పటికే ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ప్రభుత్వం దానికి అనుగుణంగా లాయర్లను నియమించడంలో.. గట్టి వాదనలు వినిపించడంలో శ్రద్ధ చూపించడం లేదన్నారు. ట్రిబ్యునల్‌లో వాదనలు సరిగా వినిపించకపోతే మిగులు జలాల వినియోగ హక్కులు కోల్పోతామని, పైగా 2050 వరకు కృష్ణా జలాలు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ట్రిబ్యునల్‌లో సుప్రీం కోర్టులో వాదనలు వినిపించడానికి ఆరుగురు ప్రముఖ న్యాయవాదులు బృందాన్ని ఏర్పాటు చేసిందని, సుదీర్ఘకాలం నీటిపారుదల అధికారిగా పని చేసిన ఆదిత్యానాథ్ దాస్‌ని ఇరిగేషన్ సలహాదారులుగా నియమించిందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి న్యాయవాదులతో కూడిన కౌన్సిల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆర్థికవేత్త సి.సుబ్బారెడ్డి, వాణిజ్యవేత్త గుప్తా, విద్యావేత్త సింగరయ్యలు పాల్గొన్నారు.

క్రైస్తవులు, దళితుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం : యాగంటి

విశాలాంధ్ర-మాచర్ల : క్రైస్తవులు, దళితుల సంక్షేమం సీఎం చంద్రబాబు ప్రభుత్వంలోనే సాధ్యమని ఆ పార్టీ మాచర్ల మార్కెట్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. మాజీ సీఎం జగన్ ఐదేళ్ల పాలనలో క్రైస్తవులు, దళితులకు తీరని నష్టం జరిగిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటం అది తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. జగన్ చెప్పేది ఒకటి.. చేసేది మరొకటన్నారు. యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రంలో 8427మంది పాస్టర్లకు గౌరవ వేతనం విడుదల చేసినట్టు పేర్కొన్నారు.

LOSS OF PASSPORT

I, INKOLLU SRILAKSHMI (Cell: 77801 45552) D/o. Inkollu Siva Mallikharjunarao, R/o. Door No: 2-37/A, Katrapadu Village, Pedanandipadu Mandal, Guntur District, A.P. I lost my minor (Age: 2 years) daughter by name GUTHA ADVIKA's original Passport No: W7979655 while I was traveling from Katrapadu to Pedanandipadu by two-wheeler on 13-04-2025. If anybody finds it, please inform me.

LOSS OF PASSPORT

I, INKOLLU SRILAKSHMI (Cell: 77801 45552) D/o. Inkollu Siva Mallikharjunarao, R/o. Door No: 2-37/A, Katrapadu Village, Pedanandipadu Mandal, Guntur District, A.P. I lost my original Passport No: T8777657 while I was traveling from Katrapadu to Pedanandipadu by two-wheeler on 13-04-2025. If anybody finds it, please inform me.

మేనమామే కాలయముడై..

విశాలాంధ్ర-తాడేపల్లి : కన్నబిడ్డలా చూడాల్సిన మేనమామే కాలయముడై కాటు వేసిన సంఘటన తాడేపల్లి పట్టణంలోని అంజిరెడ్డి కాలనీలో చోటు చేసుకుంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ అమానవీయ సంఘటన గురించి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ కాలనీలో భర్తను వదిలేసి ఓ మహిళ తన ఇద్దరు బిడ్డలతో తమ్ముడు కొండపాటి లంక బాబు ఇంట్లో ఉంటుంది. మద్యానికి బానిసైనా మహిళ ఇద్దరు పిల్లలు పట్ల బాధ్యత రాహిత్యంగా ఉండటంతో, పిల్లలకు మేనమామ వరసైన లంక బాబు 10 ఏళ్ల వయసున్న తన మేనకోడలు పట్ల గత కొన్ని నెలలుగా అత్యాచారానికి ఒడిగట్టాడు. మూడు రోజుల క్రితం 9 ఏళ్ళు వయసున్న చిన్న మేనకోడలుపై కూడా అత్యాచారానికి ప్రయత్నించాడు. బాలిక భయపడి పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కలవారు పోగై విషయం తెలుసుకొని నిందితుడికి దేహశుద్ధి చేసి అనంతరం పోలీసులకు అప్పగించారు. నిందితులపై ఫోక్సో చట్టం కేసు నమోదు చేసినట్లు సీఐ బత్తుల కళ్యాణ్ రాజు, ఎస్సై ఎస్‌కే ఖాజావలి తెలిపారు. పట్టణంలోని ఈ అమానవీయ ఘటనను ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు దొంతిరెడ్డి శ్రీనివాస్ కుమారి, తాడేపల్లి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దొంతిరెడ్డి విజయలక్ష్మి, ఎస్.గిరిజ తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు. నిందితున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

దస్తావేజులు పోయినవి

వెలగ రవితేజ, S/o. వెంకటేశ్వరరావు, అరండల్ పేట, గుంటూరు జిల్లా, గుంటూరుకు చెందిన వ్యాస్తవ్యులు గుంటూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన **దస్తావేజు నంబర్ 5114/2016**ను తీసుకొని గణపవరం వస్తుండగా మార్గమధ్యలో పోయినవి. దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు.
సెల్: 9885099953.

దస్తావేజులు పోయినవి

యావన్మందికి తెలియజేయునది ఏమనగా పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల కాపురస్తులు అయిన నా క్లయింట్ కుర్ర శంకరరావు భార్య అయిన సుజాత గారు వారి ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ లింక్ దస్తావేజులు అయిన నెం.6783/2010 & 1488/1995 (పిడుగురాళ్ల ఎస్.ఆర్.ఓ.నందు రిజిస్టర్ అయిన దస్తావేజులు)లను పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నున్న ఫోటోస్టాట్ సెంటర్ నందు పోగొట్టుకొని యున్నారు. కావున ఎవరికి అయిన దొరికినచో ఈ క్రింద నంబరుకు తెలియపరచగలరు.

కొలిశెట్టి అశోక్ కుమార్, న్యాయవాది
పిడుగురాళ్ల, పల్నాడు జిల్లా.
సెల్: 9032278270.

ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మాచర్ల : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆ పార్టీ శ్రేణుల మధ్య పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి గుడి నుండి నెహ్రూ నగర్ వివిఎన్ గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు, నాయకులు భారీగా తరలివచ్చారు. గతంలో ఎన్నడు లేని విధంగా పార్కు సెంటర్ లో బ్రహ్మారెడ్డి భారీ కటౌట్ ను అభిమానులు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే జెబీఆర్‌కు ప్రధాన కూడళ్లలో గజమాలలతో స్వాగతం పలికారు. జై జెబిఆర్ అంటూ అభిమానులు నినాదాలతో హోరెత్తించారు. ముందుగా ఆపార్టీ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, చిరంజీవి రెడ్డి, యనమల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, కుర్రి శివారెడ్డి, మద్దిగపు చిన్న వెంకటరామిరెడ్డి, గట్ల కోటిరెడ్డి, పోలూరి నరసింహారావు, షేక్ మదర్ సాహెబ్, షేక్ నాగూర్, షేక్ అన్వర్, షేక్ జానీ భాష, షేక్ మోసిన్, కంభంపాటి అనిల్, కొమెరా దుర్గారావు, మంజుల వెంకటేశ్వర్లు, పంగులూరి పుల్లయ్య, పంగులూరి అంజయ్య, చప్పిడి రాము ఎమ్మెల్యే కు పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానన్నారు. చెప్పింది నెరవేర్చటం తన లక్ష్యమన్నారు. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి వరికపూడిశెలను పూర్తి చేయకపోతే రాజకీయ సన్యాసం చేస్తానని గొప్పలు చెప్పి, మాట తప్పడని ఆయన విమర్శించారు. 15 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా కొనసాగిన పిన్నెల్లి మాచర్ల నియోజకవర్గానికి ఏం అభివృద్ధి చేశాడో సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో మాచర్ల నియోజకవర్గాన్ని తీర్చిదిద్దనున్నట్టు ఆయన పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం సీఎం చంద్రబాబు ప్రభుత్వంలోనే సాధ్యమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను అహర్నిశలు పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా 15వేల మంది కార్యకర్తలకు భోజనాలను ఏర్పాటు చేశారు.

తోట బ్రహ్మయ్యకు సీపీఐ నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : చిన్నకాకాని గ్రామంలోని సీపీఐ నాయకులు తోట బ్రహ్మయ్య(70) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఆళ్లగడ్డ వెంకటేశ్వర్రావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సీపీఐ మాజీ సర్పంచ్ బొర్రా మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

వక్ఫ్ సవరణ చట్టం రద్దు చేయాలి

విశాలాంధ్ర- పెదకూర పాడు: రాజ్యాం గంలో పొందుపరిచిన సర్వ మతాల స్వేచ్ఛను బీజేపీ మత ఉన్మాదం నుంచి కాపాడుకుందామని, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ప్రకటన చేయాలని పెదకూరపాడు ముస్లిం అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం డిమాండ్ చేశారు.
అనంతరం పెదకూరపాడు పురవీధుల్లో 3000 వేల మందితో ర్యాలీ నిర్వహించారు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకి వ్యతిరేకంగా ముస్లిం సమాఖ్య ఆధ్వర్యంలో సం పూర్ణ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సంఘాలు నాయకులు హాజరయ్యారు. 20 గ్రామాల నుంచి ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-రెంటచింతల : మండల కేంద్ర మైన రెంటచింత లలోని టీడీపీ కార్యాలయంలో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బోడపాటి రామకృష్ణ, చేరెడ్డి కోటిరెడ్డి, గొట్టం మల్లారెడ్డి, మొండోద్దు రాయపురెడ్డి, చిన్న సోరెడ్డి, మాలి రాజారెడ్డి, వెన్నా కృష్ణారెడ్డి, నల్లబిరుదు నరసింహారావు, రాయపరెడ్డి, ఇన్నారెడ్డి, సామేలు, థామస్, జ్ఞానయ్య, దానయ్య, మారాసు శ్రీను, నారాయణపురం శీను, అప్పయ్య, సిద్దయ్య, సిల్వ రాజు,మామిడి రవి,ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

చిలువూరులో రెండో మద్యం షాపునకు అనుమతి ఇవ్వొద్దు

విశాలాంధ్ర-మంగళగిరి : పచ్చని గ్రామంలో చీప్ లిక్కర్ ఏరులై పారుతుందని ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు అన్నారు. చిలువూరు గ్రామంలో మద్యం దుకాణం సమీపంలో స్థానిక మహిళలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. చిలువూరు గ్రామంలో అదనంగా 2వ మద్యం దుకాణానికి అనుమతి ఇవ్వొద్దని సంబంధిత అధికారులకు నాగరాజు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా నాగరాజు మాదిగ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో పచ్చని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోందని, నియంత్రించాల్సిన అధికారులు చోద్యం

చూస్తూ బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. చిలువూరు గ్రామంలో ఒక మద్యం షాప్ మనుగడలో ఉందని దానికి అదనంగా మద్యం షాప్ ప్రక్కనే నూతనంగా మరో మద్యం షాప్ నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని వెంటనే అధికారులు స్పందించి 2వ మద్యం షాప్‌కు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేశారు. ఎనిమిది వేల లోపు జనాభా ఉన్న చిలువూరు గ్రామానికి అదనంగా 2వ మద్యం షాప్‌కు అనుమతి మంజూరు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. దుగ్గిరాల మండలంలో 18 గ్రామాలు ఉన్నాయని, అందులో ప్రస్తుతం 5 గ్రామాల్లో మాత్రమే మద్యం దుకాణాలు ఉన్నాయని, చిలువూరు గ్రామంలోనే అదనంగా 2వ మద్యం షాప్‌కు ఎలా అనుమతి మంజూరు చేస్తారని ప్రశ్నించారు. పవిత్రమైన విద్యా లయం, మహంకాళి దేవాలయం సమీపంలో అదనంగా 2వ మద్యం షాప్‌కు అనుమతులు ఇవ్వడం అన్యాయమని, తక్షణమే సదరు అనుమతుల్ని అధికారులు విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అధికారిణిని కలిసిన జాస్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా కేంద్ర పురావస్తు శాఖ వెస్టన్ రీజియన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్‌గా అనేక రాష్ట్రాలను పర్యవేక్షిస్తూ విశేష సేవలు అందిస్తున్న తెలుగు అధికారి శ్రీలక్ష్మిని శుక్రవారం ముంబైలోని సియాన్ కార్యాలయంలో అఖిల భారత పంచాయితీ పరిషత్(న్యూఢిల్లీ)జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాస్తి తిరుమల వెంకటేశ్వరస్వామి వారి శేష వస్త్రంతో శ్రీలక్ష్మిని ఘనంగా సన్మానించారు. అనంతరం జాస్తి వీరాంజనేయులు ఆంధ్రప్రదేశ్ లోని ప్రపంచ పర్యాటక కేంద్రాలుగా వెలుగొందుతున్న అమరావతి మహాచైత్యం, మ్యూజికం, నాగార్జునకొండ, లేపాక్షి, గండికోట తదితర చారిత్రక కట్టడాలు, స్మారకాలు, మ్యూజియంల అభివృద్ధి గురించి వివరించారు. నెల్లూరు జిల్లాలోని గొట్టిబ్రోలు చరిత్రకు సంబంధించిన పుస్తకములను శ్రీలక్ష్మి జాస్తి వీరాంజనేయులుకు అందజేశారు.

నూర్ భాషా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఎల్ఐసీ వలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడుగా ఎల్ఐసీ వలి (లెమల్లె) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన ఏపీ రాష్ట్ర నూర్ బాషా ముస్లిం సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని రాజకీయ పార్టీలకు అతీతంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన వలి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నూర్ భాషా ముస్లింల ఐక్యతే మన బలం అని, ఐక్యంగా పార్టీలకు అతీతంగా ఉంటే మనం సాధించలేనిది ఏమీ లేదన్నారు. జిల్లా అంతట తిరిగి నూర్ భాషీయులను చైతన్యవంతులను చేస్తానన్నారు. నూర్ భాషా ముస్లింల హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది ముస్లిం నూర్బాషీయులు ఉన్నారాని, కానీ ప్రభుత్వ గణాంకాల ప్రకారం చాలా తక్కువగా చూపిస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన (2024) అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరుపున తాను చేసిన ప్రచార కార్యక్రమంలో మన ప్రభుత్వం రాగానే మనకు కుల గణన చేపడతామని పల్నాడు జిల్లా నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు మనకు వాగ్దానం చేసి ఉన్నారన్నారు. కావున కూటమి ప్రభుత్వం సత్వరమే కుల గణన చేపట్టాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి ముస్లిం నూర్ భాషా సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్టానికి నిరసనగా రేపు ముస్లింల శాంతి ర్యాలీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఆదివారం నిర్వహిస్తున్న శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని అంజుమన్-ఏ- ఇస్లామియా, ముస్లిం జేఏసీ నాయకులు పిలుపు నిచ్చారు. పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో ఉన్న మర్కస్ మసీదు ప్రాంగణంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగంలోని ఆర్టికల్ 24,25,26 కల్పించిన హక్కులకు భంగకరంగా ఉందని, ఇది రాజ్యాంగ విరుద్దమని వెల్లడించారు. ఈ చట్టం వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ కోసం కాకుండా, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ పరం చేసేదిగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని భారత అత్యున్నత న్యాయస్థానం కూడా కేంద్ర ప్రభుత్వాన్ని

ప్రశ్నించిందన్నారు. రాజ్యాంగ విరుద్ధమైన ఇటువంటి చట్టాలను రద్దు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాజుల కాలంలో ఇచ్చిన దానాలకు రిజిస్ట్రేషన్లు ఉండవన్న విషయం సామాన్యుడికి సైతం తెలుసన్నారు. అత్యధిక శాతం మసీదులు, స్మశానవాటికలకు సంబంధించి ఇప్పుడు రికార్డులు తెమ్మంటే ఎక్కడి నుంచి తేగలరని ప్రశ్నించారు. ఈ విషయాలను ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆదివారం ఉదయం 8గంటలకు కళామందిర్ సెంటర్ నుంచి నిర్వహిస్తున్న శాంతి ర్యాలీలో లౌకిక వాదులు, ప్రజా స్వామ్యవాదులు, ప్రజా సంఘాల వారు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో అంజుమన్ ఇస్లామియా కమిటీ అధ్యక్షుడు షేక్ జాన్‌పీర్, కార్యదర్శి షేక్ అహమ్మద్, ముఫ్తీ అనస్‌ఖాన్, సనా ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మొహమ్మద్ యూసుఫ్ ఆలీ, రాజ్యాంగ పరిరక్షణా సమితి అధ్యక్షుడు సీహెచ్ సుబ్బారావు, ముస్లిం జేఏసీ సభ్యులు షేక్ కరిముల్లా, షేక్ అబ్దుల్ రౌఫ్, షేక్ ఖయ్యూం, షేక్ అబ్దుల్ జబ్బార్, నాసర్‌వలి, నజీర్‌ఖాన్, అహమ్మద్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

పల్లె నిద్రలో ఎమ్మెల్యే చదలవాడ

విశాలాంధ్ర-నరసరావు పేట: సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రెండో వారం పల్లెనిద్ర లో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు నరసరావుపేట మండలం అరవపల్లి గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం లో పాల్గొన్నారు. మొదట గ్రామస్తులతో మాట్లాడం, వారి సమస్య అధికారులు ముందునే పరిష్కరించటం గ్రామానికి కావాల్సిన. అభివృద్ధి గురించి గ్రామస్తులతో చర్చించారు. వారితో కలిసి భోజనం చేశారు. ఎమ్మెల్యే పల్లె నిద్రలో భాగంగా అక్కడకు రావటం గ్రామస్తులం దరు సంతోషం వ్యక్తం చేశారు. 9 నెలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని త్వరలోనే గ్రామాల రోడ్లు అన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

బాలికా విద్యకు ప్రాధాన్యత: జీవీ

విశాలాంధ్ర-ఈపూరు: బాలికా విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని వినుకొండ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని వనికుంట సమీపంలో ఏపీ మోడల్ స్కూల్ బాలికలకు రూ.2.26 కోట్లు నిధులతో వసతిగృహం నిర్మాణం చేసేందుకు శుక్రవారం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ బాలికలకు విద్యతో పాటు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుంద వారు దాంతో పాఠశాలలకు బాలికల సంఖ్యను పెంచవచ్చునన్నారు.గత ప్రభుత్వం విద్య,వైద్యం ను నిర్లక్షం చేసిందన్నారు.టీడీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినప్పటికి ఆ తరువాత అధికారంలోకి వచ్చిన గత ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపట్టకుండా నీరుగార్చిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు,మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య, సర్పంచ్ బచ్చన బోయిన సుబ్బయ్య, అయినాల కోటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బొల్లా వెంకటకోటయ్య, గోలి అప్పారావు, డీసీ చైర్మన్ గడిపూడి వేణుగోపాల్,జాగర్ల మూడినాగేశ్వరరావు,నర్రాకిశోర్, నందిగం అక్కారావు, అబ్బూరి ఏడుకొండలు, కాసరగడ్డ మల్లిఖార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన శాంతి ర్యాలీ

విశాలాంధ్ర- తెనాలి : వక్ఫ్ సవరణ చట్టా నికి వ్యతిరేకంగా మజ్లిసుల్-ఉలమా వల్ అయిమ్మా, జమీమతె ఉలమా హింద్ తెనాలి వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన శాంతి ర్యాలీ, బహిరంగ సభ జరిగింది. వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకమని, రాజ్యాంగం లోని ఆర్టికల్ 25, 26, 30కి వ్యతిరేకంగా వుందని, ఈ చట్టం కేవలం ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునే కుట్ర అని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగపరమైన ప్రాథమిక హక్కులకు ప్రాథమిక విధులకు తూట్లు పొడిచే విధంగా వుందని, ఈ చట్టం ఎటువంటి పరిస్థితులలో ఆమోదయోగ్యం కాదని, దీనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, వైసీపీ, సీపీఐ, సీపీఎం, యస్ఎఫ్ఐ, యంఆర్‌పియస్ నాయకులు వివిధ ప్రజా సంఘాలు, లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు, దళితసంఘాలు, క్రైస్తవ సంఘాలు పాల్గొన్నాయి.

20న జీ తెలుగులో కామెడీ ఎంటర్ టైనర్ మజాకా

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట): తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో వచ్చేస్తోందని సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు సాగర్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మజాకా' సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోందన్నారు. ఈ సినిమా కథ విశాఖపట్నంలో సాధారణ జీవితాన్ని గడిపే కృష్ణ (సందీప్ కిషన్), అతని తండ్రి వెంకట రమణ (రావు రమేష్) చుట్టూ తిరుగుతుందన్నారు. కృష్ణకు పెళ్లి సంబంధాలు కుదరకపోవడంతో వెంకట రమణ మొదట తాను వివాహం చేసుకుని తర్వాత కృష్ణకు వధువును చూడాలనుకుంటాడు. కృష్ణకు మీరా (రీతూ వర్మ) పరిచయమవుతుంది, అదే సమయంలో వెంకట రమణకు యశోద (అన్షు సాగర్) కలుస్తుంది. వారి జీవితాలు ఎలా మారతాయి, మీరా మరియు యశోద ఎందుకు కలవాల్సి వస్తుంది, వారి వివాహాలు ఎలా జరుగుతాయనే విషయాలు తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే మజాకా సినిమా తప్పకుండా చూడాల్సిందే! అన్నారు. మజాకా కామెడీ ఎంటర్టైనర్గా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాలోని హృదయాలను హత్తుకునే సన్నివేశాలు, భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు సాగర్ ప్రధాన పాత్రలు పోషించగా మురళీ శర్మ, హైపర్ ఆది, శ్రీనివాస్ రెడ్డి ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. కడుపుబ్బా నవ్వించే మజాకా సినిమాని మీరూ మిస్ కాకుండా చూసేయండి!

లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీపై అపోహలు విడనాడాలి

విశాలాంధ్ర-విజయవాడ: లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ పై అపోహలు విడనాడా లని, లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది లేజర్ సోర్స్‌ను ఉపయోగించి కళ్ళల్లోని కార్నియా వొంపును సరిదిద్దడం ద్వారా రోగికి కళ్ళద్దాల అవసరం లేకుండా సహాయపడే ఓ ప్రక్రియ అని ఎల్వీపీఈఐ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ప్రేరణా శెట్టి తెలిపారు. ఈ మేరకు గురువారం నగరంలోని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ కోడె వెంకటాద్రి క్యాంపస్‌లో లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శస్త్రచికిత్సను సాధారణంగా మైయోపియా (హ్రస్వ దృష్టి), హైపర్ మెట్రోపియా (దూర దృష్టి లోపం), ఆస్టిగ్మాటిజం (వక్రదృష్టి) లను సరిచేయడా నికి చేయబడుతుందన్నారు. రోగి వయస్సు కనీసం 21 సంవత్సరాలు అయి వుండాలని, కనీసం ఒక సంవత్సరం పాటు స్థిరమైన దృష్టిని కలిగివుండాలని, అపవర్తన దోషం అతితక్కువగానూ, మితంగానూ ఉండాలని, రోగి కళ్ళు మంచి మందంగల కార్నియాలను కలిగివుండాలని, నీటికాసులు, కెరాటో కోనస్ లేదా కంటిశుక్లంలాంటి ఇతర కంటి వ్యాధులు ఉండకూడదన్నారు. లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ ద్వారా 20/25 లేదా అంతకంటే మెరుగైన (కళ్ళద్దాలు లేకుండా డ్రైవింగ్ చేయగలిగేంత స్పష్టంగా చూడగలిగే) దృష్టిని పొందడం, అద్దాలపై ఆధారపడటాన్ని తగ్గించడం, చూపును త్వరిత గతిలో తిరిగి పొందడం, ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీలు అనేక రకాలుగా ఉన్నాయని, కంటి నిర్దిష్ట అవసరాల ఆధారంగా నేత్ర వైద్యులు సూచిస్తారన్నారు. లేసిక్ (లేజర్-అసిస్టెడ్ ఇన్ సిటు కెరాటో మిలేసిస్), పిఆర్కె (ఫోటోరిఫ్రాక్టివ్ కెరాటెక్టమీ), స్మైల్ (స్మాల్ ఇన్సిషన్ లెంటిక్యుల్ ఎక్స్‌ట్రాక్షన్), విధానాలు ఉంటాయన్నారు. రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది ఎటువంటి నొప్పి ఉండదన్నారు. ఈ సర్జరీ ప్రక్రియలో లక్షలాది మంది సంతృప్త రోగులతో, లేసిక్ 30 సంవత్సరాలకు పైగా నిర్వహించబడుతోందన్నారు. ఈ చికిత్స ద్వారా దీర్ఘకాలిక ఫలితాలు చాలా ఉన్నాయన్నారు. ఈ చికిత్స జరిగిన తర్వాత ఇకపై ఎప్పటికీ కళ్ళద్దాలు ధరించాల్సిన అవసరం ఉండదు అని చెప్పారు. లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ అనేది అందరికీ ఒకే విధంగా పనికొచ్చే పరిష్కారం కాదని, సరైన ప్రక్రియను నిర్ణయించడానికి అనుభవజ్ఞులైన నేత్ర వైద్యులను సంప్రదించడం అవసరమని అని తెలిపారు.

4వ ఎంపైర్ సీజన్ 2ని ప్రారంభించిన బ్రిటానియా 50-50

విశాలాంధ్ర-విజయవాడ: అభిమానుల అభిరుచిల ఆధారంగా, బ్రిటానియా 50-50 దాని అత్యంత ప్రియమైన 4వ అంపైర్ ప్రచారం యొక్క సీజన్ 2తో తిరిగి వచ్చిందని బ్రిటానియా మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ్ గుప్తా తెలిపారు. అయితే ఈసారి ఈ సీజన్ 2 బ్రాండ్ న్యూ డిజిటల్ హోమ్ 5050 క్రికెట్ డాట్ ఇన్ కు మారుతుందన్నారు. ఇది అభిమానులు క్రికెట్ వినోదాన్ని ఆస్వాదించగల, వారి అంతర్ దృష్టిని పరీక్షించగల ఉత్తేజకరమైన వేదిక అని చెప్పారు.ష్బాంగ్ రూపొందించిన బ్రిటానియా 50-50 4వ అంపైర్ సీజన్ 2 అభిమానులు ప్రత్యేకమైన మ్యాచ్ పరిస్థితులను చూసి, తరువాత ఏమి జరుగుతుందో అంచనా వేసేటప్పుడు అంపైర్ స్థానంలోకి అడుగు పెట్టడానికి వీలు కల్పిస్తుందన్నారు. సరైన అంచనాలు మ్యాచ్ టిక్కెట్లు, క్యాష్‌బ్యాక్ మరిన్ని వంటి ఉత్తేజకరమైన బహుమతులను అన్‌లాక్ చేస్తాయన్నారు. ఈ క్యాంపెయిన్ యొక్క కొత్త టీవీసీలు ఒక ఆహ్లాదకరమైన మలుపునకు జీవం పోశాయన్నారు. భారతదేశంలో క్రికెట్ ఎల్లప్పుడూ ఒక భావోద్వేగం అని, బ్రిటానియా 50-50 4వ అంపైర్‌తో, మేము అభిమా నులకు అంపైర్‌గా ఉండే అవకాశాన్ని ఇస్తున్నామని, ప్రత్యేకమైన మ్యాచ్ పరిస్థితుల ఫలితాన్ని అంచనా వేయమని వారిని అడుగుతున్నామని తెలిపారు.

హాయిగా నిందిరించేందుకు నవతరం పరుపులు ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : అలసిన శరీరాలు హాయిగా నిదురించుటకు చక్కని పరిష్కారాలు అందించే ప్రముఖ పెప్స్ ఇండస్ట్రీస్ వారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా ప్రాంత వినియోగదారులు కోసం అత్యాధునిక శ్రేణి విలాసవంతమైన నాలుగు రకాల పరుపులను శుక్రవారం ఆవిష్కరించారు. నూతన ఆవిష్కరణలు సందర్భంగా నగరంలోని వివాహ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జి.శంకర్ రామ్, పెప్స్ ఇండస్ట్రీస్ సహ-వ్యవస్థాపకులు మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ, మా కొత్త పరుపులు పెప్స్ సంస్థ నాణ్యత సరసమైన ధరలకు కట్టుబడి ప్రవేశపెట్టామన్నారు. వినియోగదారులు ప్రశాంతంగా నిదురించుటకు మేము తాజాగా ప్రవేశపెట్టున పెప్స్ కంఫర్ట్ , పెప్స్ సుప్రీమ్, పెప్స్ రెస్టో నిక్ మెమొరీ ఫోమ్ పరుపులు పర్యావరణ అనుకూలత కలిగి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేశామని చెప్పారు. పెప్స్ కంఫర్ట్ చక్కని మన్నిక కుంగిపోకుండా ఉండేందుకు అత్యుత్తమ స్టీల్ హై కార్బన్, ఆయిల్ రహిత వైర్లుతో యురో పియన్ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించ బడినవన్నారు. ఐరన్-రెసిస్టెంట్ ఫ్లాట్-అల్లిక పాలి యస్టర్ ఫాబ్రిక్ 93 శాతం బయోడిగ్రే డబుల్ సామగ్రితో పర్యావరణ అనుకూలమైన నిద్ర పరిష్కారాన్ని అందిస్తుందన్నారు. రెండు రాష్ట్రాలలోను పెప్స్ 5 ప్రత్యేకమైన స్టోర్లు 600 మల్టీ-బ్రాండ్ స్టోర్లను కలిగి తన స్థానాన్ని పటిష్టం చేసుకున్నాదన్నారు నూతనంగా ఆవిష్కరించిన ఉత్పత్తులు అన్ని స్టోర్లలో లభిస్తాయి. పెప్స్ ప్రత్యేక వెబ్ సైట్ : https://pepsindia.com లో కూడ లభిస్తాయన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం ఇరువురు మృతి

విశాలాంధ్ర-నందిగామ: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఇద్దరు మృతి చెందిన సంఘటన నందిగామ శివారు అనాసాగరం ఫ్లై ఓవర్ వద్ద జరిగినట్లు పోలీసులు తెలిపారు అందించిన సమాచారం మేరకు జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామానికి చెందిన పసుమర్తి భాస్కరరావు, రుద్రపోగు వెంకటేశ్వర్లు, ఏసుక్రీస్తు మాల ధరించి గుణదల మేరీమాత చర్చికి కాలినడకన గురువారం బయలుదేరారు గురువారం అర్ధరాత్రి సమయానికి నందిగామ శివారు అనాసగరం ఫ్లై ఓవర్ వద్ద కాలిబాటన నడుస్తున్న సమయంలో వెనుక నుండి గుర్తు తెలియని వాహనం వీరు ఇరువురిని ఢీ కొట్టి వెళ్లిపోయింది ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటం ఎవరూ లేకపోవడంతో ఇరువురు అక్కడికక్కడే మృతి చెందారు సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఇరువురి మృతదేహాలను నందిగామ మార్చురీ కి తరలించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నారు శుక్రవారం వారికి ప్రభుత్వ డాక్టర్లు పంచనామా నిర్వహించి వారి కుటుంబీకులకు అప్పగించారు..

సమాజంలో కొంతమంది పాడ్‌కాస్ట్ పేరుతో అసత్యాలు ప్రచారంపై ఆగ్రహం

- బీజేపీ విభజించు పాలించు విధానాన్ని వైసీపీ అమలు చేస్తుంది
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రొఫెషనలస్ హెడ్ వల్లూరు భార్గవ్

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : ప్రస్తుత సమాజంలో కొంతమంది పాడ్ కాస్ట్ పేరుతో ప్రైవేట్ చానల్స్ సోషల్ మీడియా వేదికగా యూట్యూబ్ ఛానల్స్ స్థాపించి వాస్తవాలనుండి ప్రజలను తప్పుదోవ పట్టించడం ఫ్యాషన్‌గా మారిపోయిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రొఫెషనలస్ హెడ్ వల్లూరు భార్గవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వక్ఫ్ బోర్డు నిర్ణయాలపై కూడా సుప్రీంకోర్టు ఘాటుగా వ్యాఖ్యలు చేయడం దేశ ప్రజలందరూ గమనిస్తున్నారు అని తెలిపారు. బిజెపి విభజించు పాలించు విధానాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేయడం దారుణం అన్నారు మతాలు కులాలు మధ్య విభేదాలు తీసుకురావడానికి తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన గోసాలను వేదికగా చేసుకోవడం అన్యాయమన్నారు. ప్రజలు నిర్మాణాత్మక రాజకీయాలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల ఫలితాల వలన రాజకీయ పార్టీలు ప్రజలు తమకు ఇచ్చిన తీర్పును గౌరవించాలన్నారు. ఇటీవల ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైసిపికి ఇచ్చిన ఫలితాల వలన బుద్ధి రావాలనన్నారు. ప్రజల తీర్పుని రాజకీయ పార్టీలు గౌరవించాలంటే నిర్మాణాత్మక రాజకీయాలు మాత్రమే చేయాలన్నారు కాంగ్రెస్ పార్టీ విధానమే ప్రజల యొక్క గొంతుక అని ఆయన స్పష్టం చేశారు.

అప్రమత్తతతో అగ్నిప్రమాదాల నివారణ

విశాలాంధ్ర - గుడివాడ : వేసవికాలంలో అగ్ని ప్రమాదాలు జరిగేందుకు అస్కారం ఉందని, వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా వాటిని నివారించవచ్చని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి జె. ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక అగ్నిమాపక కేంద్రములో అగ్నిమాపక వారోత్సవాలు 5వ స్థానిక బంటుమిల్లి రోడ్ నందు గల రావి ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ బైపాస్ రోడ్డు నందు గల అయ్యప్ప గ్యాస్ ఏజెన్సీస్‌లో పని చేయుచున్న సిబ్బందికి, గుడివాడ అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ రోడ్డు నందు గల పెట్రోల్ బంక్‌లో అగ్నిప్రమాదాలు సంభవించినపుడు మంటలును ఎలా ఆర్పుట జరుగుతుందో ప్రయోగపూర్వకముగా తెలియజేసి ఫైర్‌ఎక్స్‌టింగ్ విషర్స్ యొక్క వినియోగాన్ని చూపించారు. అగ్నిప్రమాదలపై అవగాహన కల్పించి కరపత్రములు పంపిణీ చేశారు. అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

కె.కె.ఆర్ గౌతమ్ స్కూలు విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గుడివాడ : ఈ నెల ఏప్రియల్ 11 నుండి 17 వ తేది వరకు మొహాలీ లో జరిగిన 2వ ఇంటర్ డిస్ట్రిక్ ఓపెన్ నేషనల్ స్కేటింగ్ హాకీ పోటీలలో గౌతమ్ స్కూల్ విద్యార్థులు ఘనమైన ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ పి.లక్ష్మీప్రసాద్ తెలిపారు. 3వ తరగతి విద్యార్థి జె.స్నిగ్ధ మరియు 5వ తరగతి విద్యార్థి పి.కారుణ్యలు 3వ స్థానం సాధించారు. విద్యార్థులు, కోచ్ పి.ఎన్.వి.ఎన్. అయ్యప్పలను పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో ప్రిన్సిపల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్, జ్యోతి, ప్రశాంతిలు అభినందించారు.

వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర - ఘంటసాల : మండల కేంద్రమైన ఘంటసాల లో వక్ఫ్ సవరణ రద్దు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలను ఘంటసాల మసీదు వద్ద కలసి ప్రజాశక్తి వక్ఫ్ ప్రత్యేక సంచికను ఇమామ్ అబ్దుల్ గపార్, మత పెద్ద షేక్ బాషాకు తదితర ముస్లిం సోదరులకు అందించటం జరిగినది, వక్ఫ్ బిల్లును రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకం కాదని తన నిజాయితీ నిరూపించుకోవాలని సిపిఎం పార్టీ కోరింది సీపీఎం మండల నాయకులు మేడంకి వెంకటేశ్వరావు, పాల్గొన్నారు.

ఉనికి కోసమే మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యలు

విశాలాంధ్ర - గుడివాడ : మైనార్టీల సోదరభావాన్ని రెచ్చగొట్టి విద్వేషాలు రెచ్చగొట్టేందుకు మాజీ మంత్రి పేర్ని నాని ప్రయత్నిస్తున్నారని, నిన్న మాట్లాడినవన్నీ అబద్దాలేనని గుడివాడ టీడిపి మైనార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక ఏలూరు రోడ్‌లోని ప్రజావేదిక కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గురువారం గుడివాడలో మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యలను టిడిపి మైనార్టీ నాయకులు ఖండించారు. మైనార్టీ నాయకులు షేక్ ఇబ్రహీం, రఫీ, సయ్యద్ జబీన్, షేక్ జానీ లు మాట్లాడుతూ గుడివాడలో వైసీపీ నాయకులు లేనట్లు మచిలీపట్నం నుంచి గుడివాడ ప్రకటనలో ఇవ్వడం ద్వారా అర్థమవుతుందన్నారు. వక్ఫ్ బోర్డు అందరికి సంబంధించిన విషయమన్నారు. అంజుమన్ భవనం తాళాలు తన దగ్గర పెట్టుకుని సి.ఐ.పై నిందారోపణలు చేశారన్నారు. గుడివాడలో వైసీపీ నాయకులు లేనట్లు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాజీ మంత్రి ఐనంత మాత్రాన అబద్ధం నిజమవుతుందా ? అని ప్రశ్నించారు. మైనార్టీ నాయకుడుని చెప్పుకునే ఆవ్యక్తి మైనార్టీలకు ఏం న్యాయం చేసాడో స్పష్టం చేయాలన్నారు. ఒక ప్రక్క షాదీ ఖానా మరోప్రక్క ఆరాచకాలు ముఖ్యంగా గుడివాడలో మైనార్టీల మనోభావాలన్నీ దెబ్బతీసాడనీ పరువుతీసాడనీ పేర్కొన్నారు.